# విజయరామము



కృతికర్త:

మంగిపూడి శ్రీరామ:చ

ద్వితీయప్రచురము

పాలకొండపోస్టు (విశాఖపట్టణము)

# విజయరామము



కృతికర్త

మంగిపూడి శ్రీరామచంద్రశాస్త్రి



[ వెల రు 0—12—0

# తప్పొప్పుల పట్టిక

| పేజి | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 3 | 28 | అసురనాయకు చేఁజిక్కెఁటింటినను | అసురపతి చేతఁ జిక్కెనంటినను |
| 14 | 8 | దా[illegible]ల్లారి | దారిఁబుల్లారి |
| | 16 | [illegible] | [illegible] |
| 17 | 9 | [illegible] | [illegible] |
| 18 | 28 | దుటు? | దెబ్బ? |
| 20 | 16 | యూదేశ | యాదేశ |
| 31 | 15 | ద్దయి | దయి |
| 33 | 27 | దూషణానికి | దూషణాదిని |
| 38 | 3 | దరశన | దర్శన |
| 39 | 7 | యనంద | యానంద |
| 40 | 10 | భీమా ! | భీమా ! |
| 41 | 1 | దిద్దిర | దిద్దిర |
| | 3 | త్వాయ | ద్వాయ |
| | 17 | సూరము | మార్గము |
| 43 | 7 | సశక్య | సశక్య |
| | 23 | జిత్సర్ష | జిహ్వార్ష |
| | 16 | లోకోప | లోకాప |
| 62 | 20 | మొక్కటిచెలరేఁగి | శాబకము అవిరారి |
| 73 | 3 | రామ | సీత |
| | 4 | దుథ్య | దస్య |
| 75 | 12 | వ్యాకులవే! | [illegible]డవే! |
| 76 | 8 | హావఁడు | వాఁడెవఁడు |
| | 9 | [illegible]మా | మా |
| | 11 | పాముల | పాపుల |
| | 8 | యాంరిరి | యాంబర |

# తొలిపలుకు

పాఠకులారా!

నేను రచియించిన నాటకములలోను, మా కార్యస్థానమున వెలువడిన నాటకములలోను గూడ నీ "విజయరామము" రెండవది, దీనిని సుమారు రెండు సంవత్సరముల క్రిందట శ్రీశారదామనోవినోదినీ సంగీత నాటకసభవారు కోరుటచే వ్రాసితిని. వారు తొలుత గంజాం జిల్లా టెక్కలి గ్రామములో ప్రదర్శించిరి. అచ్చట నామిత్రులు కొందరు దీనిని నచ్చొత్తించుట మంచిదని నుడువుటచే నిప్పుడు మార్పుఁజేసి మా కార్యస్థానమున ద్వితీయప్రచురణముగా నంపితిమి. గుణగ్రాహపారీణులగు మా చదువరులు తప్పులను మన్నింపఁ బ్రార్థింతును.

ఇట్లు

కృతికర్త,

మంగిపూడి శ్రీరామచంద్రశాస్త్రి.

# ఈనాటకమునందు వచ్చు పాత్రములు

## పురుషులు

| | | |
|---|---|---|
| 1 | రాముడు— | కథానాయకుడు |
| 2 | లక్ష్మణుడు— | రాముని తమ్ముడు |
| 3 | సుగ్రీవుడు— | కిష్కింధాధిపతి |
| 4 | హనుమంతుడు— | సుగ్రీవుని మంత్రి |
| 5 | అంగదుడు— | సుగ్రీవుని యన్నకొడుకు |
| 6 | సుషేణుడు— | వానరభిషగ్వరుడు |
| 7 | రావణుడు— | లంకాధిపతి |
| 8 | కుంభకర్ణుడు | రావణుని తమ్ములు |
| 9 | విభీషణుడు | |
| 10 | ఇంద్రజిత్తు— | రావణుని జ్యేష్ఠపుత్రుడు |
| 11 | ప్రహస్తుడు— | రావణుని మంత్రి |
| 12 | కాలనేమి — | ఒక రాక్షసుడు |
| 13 | లంబకర్ణుడు | కాలనేమి శిష్యులు |
| 14 | ధూమ్రవర్ణుడు | |
| 15 | విచిత్రముఖుడు | |
| 16 | అగ్నిదేవుడు | |

## స్త్రీలు

| | | |
|---|---|---|
| 1 | సీత— | రాముని భార్య (కథానాయిక) |
| 2 | మందోదరి— | రావణుని భార్య |
| 3 | సులోచన— | ఇంద్రజిత్తు భార్య |
| 4 | ధాన్యమాలిని | గంధర్వస్త్రీ |

ఇంకను నింకఁగొందఱు వానరులు, రాక్షస స్త్రీలు సందర్భానుసారముగా వత్తురు.

**N. B.** మాలిఖితపూర్వకమగు అనుమతిని పొందనివారీ నాటకమును ప్రదర్శింపరాదు. మ॥ శ్రీరామచంద్రశాస్త్రి.



శ్రీరామచంద్ర.

# విజయరామము.

( ప్రథమ రంగము—ఋశ్యమూక పర్వతసానువు )

[ ప్రవేశము—శ్రీరాముడు ]

శ్రీరా—( స్వగతము ) సీతాన్వేషణమునకై యేగిన హనుమదాదులింకను రాకుండ మసలుటకు హేతువెయ్యదియో? దేవి కానరామికిఁ జింతిలి యెందేని బలవన్మరణము నొందిరా?...... పాపనిర్భీతుఁడగు రక్షోనాయకుని భంగమ్ములకు సైఁపజాలక మృత్యుశరణ్యయగు జానకిపాటుఁ గాంచి యోర్వక తదేకగతులైరా? ........బహు మాయాతంత్ర కుశలియగు నయ్యసురాధిపుని జాలకమ్ములఁబడి రానశక్యులై యుండిరా?.........( అంతరంగిక దృష్టి నభినయించి ) వారీవఱకు వచ్చుచునేయుందురు—అయో! యేమి దౌర్భాగ్యమిది? వీరి వారి రాకలకు వేచివేచి కర్తవ్యమును యోచింపకుంటినే! ఇది యేటి బుద్ధిమాంద్యము నాకు!......సతీమతల్లికాపరమావధియైన జానకికి భర్తృత్వమువహించు పౌరుషమాయిది! ఛీ! ఛీ!—ఏమిది? ( అని యొక చాపఖాతిపైఁ జదికిలఁబడి చింతించు చుండును. )

[ ప్రవేశము—లక్ష్మణుఁడు—సుగ్రీవుఁడును దూరమున ]

సుగ్రీ—లక్ష్మణార్యా!

ఆ। వె। మహిత శిక్షణ క్షమాదక్షణములు, రూక్ష
లలితములు, మహాత్ముల హృదయములు.

పటుగభీరమైన వారాశిగతులట్లఁ
గ్రాలి రీతులెఱుఁగ రాకయుండు.
చూచితివా ? రఘుకులసార్వభౌముని యేకాగ్రత !
(ముందునకు పరిక్రమింతురు)

లక్ష్మ—రామభద్రా ! యేకాంతవాసమున నిన్నుడించి చని నందులకు క్షమింపవేడెదను. నీకొక మేలువార్త నెఱింగింపవచ్చితిని. యామ్యదిశనుండి హనుమదాదులు వచ్చుతెఱంగు తోఁచుచున్నది. చారణుఁడు మాకెఱింగించెను.

శ్రీరా—(సంభ్రమోద్వేగముున) హనుమదాదులా ! వచ్చుచుండిరా ? ఏరీ ! యేరీ ? యేమిభాగ్యము ! (అని నిలుచును)

సుగ్రీ—ఇపుడిపుడే చారముఖమున నివ్వార్త నెఱింగిన చారణునితో సంప్రతించియుంటిమి. మనము ధన్యాత్ములము.

లక్ష్మ—అన్నగారేలకో యపూర్వచింతావివశులై యుండినటులఁ దోఁచుచున్నది.

శ్రీరా—తమ్ముఁడా ! అట్లెన్నడునులేదు. కర్తవ్యతామూఢుఁడనై, ప్రమత్తుఁడనై, యుంటిననిమాత్రి మించుక వగచుచుంటి నంతియ. ప్రస్తుతమేమి ?

[ప్రవేశము—శీఘ్రగమనమున—చారుడొకఁడు]

చార—భాగ్యము. భాగ్యము. మహాప్రభూ ! వచ్చిరి. వచ్చిరి. హనుమదాదులు.

శ్రీరా—చిరంజీవీ ! విగతసామ్రాజ్యుఁడగు రాముఁడు నిన్ను బహుమానించుట కశక్తుఁడు. మత్కృతజ్ఞతలు గైకొమ్ము (లక్ష్మణ సుగ్రీవుల నుద్దేశించి) ఆర్యవత్సములు మీరుపోయి హనుమదాదుల సబహుమానముగఁ గొనిరండు శీఘ్రమున.

(లక్ష్మణ, సుగ్రీవులు, చారుఁడు నిష్క్రమింతురు)

శ్రీరా—మిత్రకార్యనిర్వహణదీక్షితుఁడగు మారుతి యేగినపుడ యీకార్యము సానుకూలపడినది ! ఇదియె రామునకు విజయారంభము—ధన్యోస్మి ! మారుతీ ! ధన్యోస్మి ! (అని లక్ష్మణ సుగ్రీవుల

కేలూఁతఁగొని ప్రవేశించు హనుమంతునిఁ గౌఁగలించుకొని యా నంద పారవశ్యమును నటించును) నిర్భాగ్యుఁడగు రామునివలన నెందరెన్నెన్ని యిక్కట్టులఁ బడవలసివచ్చెనో! మారుతీ నీకుఁగుశలమే?

హను—శ్రీరామపరిపాలితమగు ధాత్రీతలమున సంకటపడువాఁడె వఁడు? మహాదేవీ సందర్శనభాగ్యమునఁ గృతార్థుఁడనైతి. (అని చూడారత్నమును దీసియిచ్చును.)

శ్రీరా—మారుతీ! నీఋణము నెట్లీగఁగలనో తెలియరాకున్నది? దేవి కుశలియా?

హను—ధర్మబలావస్థితులకుఁ గుశలముగాకేమి? ఎన్నింటి కుదురునైనఁ గదల్పనగునుగాని ధర్మమూలమును బెకలింపఁగాదు.

శ్రీరా—(చూడారత్నమును నేత్రముల నద్దుకొని బాష్పములు రాల్చును) మారుతీ! ఇపుడు నాకనులనుండి జారు బాష్పములలో దుఃఖానందము లిమిడియున్నవిజుమా! (అని దుఃఖించును. అందరు ను చింతావివశులై యుందురు.)......... సైర్యోపేతులగు మీ రిటులఁ జింతింపఁ దగదు. మిక్కిలి భరంబగుకార్యము ముందుఁ దీర్పవలయు. మనకుఁ బ్రమత్తత తగదు.

లక్ష్మ—(హనుమంతు నుద్దేశించి) మతిమంతా! హనుమంతా! దోషాచరేశ్వరుఁడగు పంక్తికంఠుని రాకట తెలుంగు నెఱింగి వచ్చితివా?

సుగ్రీ—ప్రకృతిదుర్లలితుఁడగు రాక్షసేశ్వరుని మందలించెడివా రొక్కరును లేరా?

శ్రీరా—భవదీయ తేజోతిరస్కృతుండగు రావణహతకునకు సత్పథము గోచరించునా?

హను—అప్పాపగతిక దెట్లులోఁచును? శిరోమానికమును నాకి చ్చు సందర్భమున నమ్మహాదేవి "యార్యపుత్రునకుఁ"గాఁ బలికిన పలుకు లివి—

"గీ॥ తొలి యొనర్చిన దుష్కృతఫలమువలన
నసురనాయకు చేఁజిక్కితంటినసుము

ప్రథమాంకము.

యింక నైనను మసలక లంకఁజొచ్చి
యసుల బరిమార్చి నన్గావుమంటినసుము. "

శ్రీరా—దయామయములగు సూమెతీక్ష్ణవచనములు నాహృదయ మర్మములపలె నెమీ యాయము పట్లనుఁగూడ భేదించియుండనోపును. ధీయుతులగు మీకు నేను నొక్కి, చెప్పవలసిన దేమిఁకలదు? కార్యము కష్టసాధ్యమగుటయు, వైరివర్గము మదోన్మత్తులగుటయు మీకు విదితమే. అయినను వారిరాకవిధము గనమెఱుఁగవలయు. కార్యాలోచనాంతరమున యువరాజగు యంగదుని లంకాధిపతికడకుఁ బంప నేర్పరుపవలెను. మిత్రమా! సుగ్రీవా! లక్ష్మణసమేతుఁడవై యంగదునికడ కేఁగి యీ యుదంతము నెఱింగింపుము.

(సుగ్రీవుఁడు నిష్క్రమించును.)

మిత్రమా! మారుతీ! ప్రప్రథమమున మనము సముద్రోత్తరణ మొనర్చి లంకారాజ్యమునఁ బ్రవేశింపవలెను. వలయు సాధనము లొనగూర్ప నేర్పఱుపుము. నేను నిప్పుడె నిన్ననుసరించెదను.

హను—మహాభాగ్యము. నిష్క్రమించును.)

శ్రీరా—హా దేవీ! సైపరావరికలేని నన్ను నిందించుట యభావ్యమని తలఁచి యెంతటి ధీరవైతివి? కాలయాపన మొనర్చియుంటి నని నన్నెంత దూషించి తెగనాడక యెంతటి ఘోరి మొనర్చితివి? నిందయ్యని నిందింపక నాత్మనిందా ప్రేరేపకునిగ నెనర్చుటకంటె ఘోరతమమగు శిక్షకలదా!........ అహా! యుత్తమసాధ్వీ! నీవే సార్థకజన్మవు. స్త్రీపురుషప్రకృతి తారతమ్యములు నిర్దేశించుటలో స్త్రీలే యున్నతస్థానము నలంకరింపఁగలరను నిశ్చయమును ధ్రువపఱచుటకుఁ గారణభూతురాలవు నీవే.

(శిరోరత్నమును దేశించి) హా చూడారత్నమా! ఆనాడు వనీవిహారవీథికల నంచరించునపుడా మె శిరసున నధివసించి, నించిన హర్షోత్కర్షము నేడు దుఃఖతీక్ష్ణతగ మార్చెదవే! నీకేటి కరుణా

శూన్యత ! నీయెలిక యెడ నింక జాడ్యభావము వహింపను లేమస్మి. ఆఁ! " నీ వెనువెంట నేవచ్చెద " నని మారుతినంపి తడవాయెనే ! అన్నా ! నారాకకతఁ డెదురుచూచుచుండునే ?

( నిష్క్రమించును )



ద్వితీయరంగము:—లంకాద్వీపము. రాజమందిరమున నొకయాలోచనాగారము.

[ ప్రవేశము: రావణుఁడు. ]

రావ— ( స్వగతము ) హా ! సకలలోక విఖ్యాత సౌందర్యలక్ష్మీ సముపేతా ! జన్మపరిపూతా ! భూజాత ! సీతా ! ఇంకను నీకేల నీ దీనునిపైఁ గరుణ రాదు ? ఎంతబతిమాలి బహుమానించిన నియ్యకొనకుందువే ! దైన్యవ్యక్తమైన నీ నిష్కళంక ప్రేమ యాచించితిని— అడుగులవ్రాలి—ప్రార్థించితిని—నా జీవసర్వస్వమును ధారవోసితిని—హా ప్రేమాస్వరూపము నీ వెఱుఁగనిది కాదే ! .........ఇది బాహ్యవ్యామోహితులు పచరించు కల్లగదు. భావేతరదోషదూషితమును గాదు. సర్వసాధారణముఁ గాదు, ఒకనాటి యుద్రేకమును గాదు—ఈ నాదు నిర్వ్యాజమై, నిష్కళంకమై, నిస్తులమై, నిత్యమైన ప్రేమమును పీటిపుచ్చెదవే ?...జానకీ ! జానకీ ! నీసహజగుణాగుణ విమర్శనా చాతురత్వమీ రావణసౌహృదుని యెడల నేలవర్తింపరాదు ? హా ! రామపత్ని ! త్రిలోకవిజయుఁడ నగు నాదు నీహృదయము దుర్భేద్యమైనట్టే ! మనోహారిణీ ! జితోస్మి.—జితోస్మి.—ఓ! యమ మాయకప్రముఖుడా ! నిన్ను జఁపీడికొన్న సౌఖ్యము సన్నగిలెనే ! హా ! కోమలీ ! నీకరుణాంతమే నాజీవితాంతమిఁక !

[ ప్రవేశము—ఇంద్రజిత్తు ]

ఇంద్ర—నాయనగారాలోచనా తత్పరులై యుండినట్లఁదోచెడిని ! అసమయమా ? (అని ఆలోచించుచుండును.)

రావ—(చూచి) వత్సా! ప్రహస్తుఁ డెక్కడ?

ఇంద్ర—నాయనగారి సమ్ముఖంబునకు రానుండెను.

రావ—కుమారా! నీమొగము వికాసహీనమై యున్నదేల?

ఇంద్ర—అపూర్వమేమియును లేదు. భావ్యరిష్టసూచకమై మొన్నఁ దోఁచిన తోఁకచుక్క దుష్ప్రభావమునాయనగారెఱుఁగియుండరు

రావ—చిరంజీవీ! ఏమది?

ఇంద్ర—హనుమన్నామ మర్కటుఁ డొకఁ డొనర్చిన కుసుకరాని మహోదురాగతము, మంత్రాలోచనములం దేమరరానియంశము, పెద్దలుపేక్షింపరానిది.

రావ—కుమారా! నీకర్తవ్యాంశమేమి?

ఇంద్ర—గీ॥ నిత్యలక్ష్మీ నివాసమై నెగడులంకఁ
బూజ్య నకలంక నసిమాపి బూడిదపాలొ
నర్చినాఁ డక్కటకటా వినాశమేమొ?
అట్టివాని నుపేక్షింప నగునె మనకు

వైరియెడ నుపేక్షాభావము వహింపఁదగదు.

పైని మహాపతాధి' తడయక కర్తవ్యమొనర్పవలెను. పోవుచు, పోవుచు నాదుష్ప్రలాపి వచించు వెడబీరములు హృదయశల్యాయమానములై వేధించుచున్నవి. మరియు నిన్నఁటిసభలోఁ జినన్నాన్నగారు మేరఁదప్పి వైరిపక్షమున వాదులాడినను సౌభ్రాతృగరిమనో, గోత్రికల హాశంకాసమన్వితు లగుటచేతనో వారింపరైరి.

[ ప్రవేశము—కుంభకర్ణుఁడును—ప్రహస్తుఁడును ]

కుంభ—అన్నగారికభివాదములు.

ఇంద్ర—చిన్ననాన్నగారికి నమస్కారములు.

రావ—శుభమగుఁగాక! (అని యాసీనుఁడగును, అందరును పీఠముల నధివసింతురు)

ఇంద్ర—కర్తవ్యవిషయమై యింతదూరము వచించినందులకు మన్నింపవలెను. విషయము మీరెఱుఁగనిదికాదు.

కుంభ—ఇంద్రజిత్కుమారా! నీవిశదపరివర్తనకు శ్లాఘాపా

త్రిము. కర్తవ్యనిర్ధారణమునకే మేమునువచ్చితిమి. కాలము మన కనుకూలముగఁ దోఁచుటలేదు కృద్ధాన్వితులము గావలయు.

ప్రహ—సదసత్కార్య విచారధీరులగు మీయన్నగారికెరుగని యంశములులేవు.

రావ—మంత్రిసత్తమా! మీముక్కోటిపూజ్యులు మాకాదర్శకులు. మీపలుకులు మాకవశ్యాచరణీయములు. తమ్ముఁడా! ఆచరణయోగ్యమగు నీయాదేశము విన్నవింపఁగోరెదను. కుమారా! ప్రశంసార్హము లగు నీపలుకుల కత్యవహితుఁడను.

కుంభ—అన్నగారు గోత్రకలహమును వారింపవలెను. నిన్నటి సభలో విభీషణానుజుఁ డాడినమాటల పరమార్థమును గ్రహింపవలెను

ప్రహ—రాక్షసేశ్వరా! ప్రాజ్యమును, పూజ్యమును, నగు లంకాసామ్రాజ్యము నాపదనుండి తప్పించెడి రక్షణకర్తవునీవే. మేమెల్లరము ననుచరవర్గములోనివారము.

ఇంద్ర—ఆ॥వె॥ " గోత్రవైరమిపుడు గోరితిననుటయు
గోత్రివైరమెపుడుఁ గూడదనుట "
భిన్నభావములగుఁ జన్నగవిమ న
మణియుఁజెలఁగు గతిని మాన్యులార !.

గోత్రకలహమునకుఁ బురికొల్పుటయును, వారించుటయును, భిన్నవిమతములు.

కుంభ—కుమారా! యుద్రేకము వలదు. ప్రసన్నుఁడవగుము.

ప్రహ—కనిష్ఠుఁడైనను విభీషణుఁడు సూక్ష్మదృష్టి యోచించెను.

ఇంద్ర—తాతా! నేనుచూపునది యుద్రేకమును గాదు, యుత్సాహమును గాదు. వైరులు మనయెడల దుష్కృతి నొనర్చిరి. మనమిద్ధ్యనపరాధ నిష్కృతి నొనర్పవలెను.

కుంభ—కుమారా! మనమును సాపరాధులమే!

ఇంద్ర—(తండ్రినుద్దేశించి) నాన్నగారూ! భువనైక వీరులగు మీరిట్టి వెలితనము వహింపియుండుటపాడికాదు. తమశాసనము నుల్లంఘనీయము ఆజ్ఞ శిరసావహనీయము.

రావ—మతిమంతులారా ! గతమును మఱచి ప్రకృతమును సంధింపుఁడు. నిన్నటి సభావృత్తాంతముఁ గను శోచనీయము, విచారపారగులగు రాజనీతిజ్ఞులవలె మనవిభీషణుఁడు వర్తింపడాయెను. ఏమగునో యనుకించ నను బాధింపుచున్నయది

ఇంద్ర—ఆ॥వె॥ " వైరికోటికంటె వారలఁదనవారిలఁ
బాగడుచుండు వాఁడె మిగుల వైరి
ప్రాణములను దీయు బాణంబుకంటెను
తెగని కత్తి కోఁత మిగులబాధ "

వైరిపాక్షికులును, పరగుణకీర్తనులు, ప్రాతికూలురు నగు శత్రువర్గము ప్రథమతః పరిష్కరణీయము.

కుంభ—అగ్రజా ! నీవిను మనుచు విభీషణుఁడు దూష్యుఁడని తేలుచున్నది.

ఇంద్ర—నిశ్చయమిదియే ;

[ ప్రవేశము—విభీషణుఁడు, ]

విభీ—( స్వగతము ) సుహృన్మోపహతమతులైన యన్నగారైన సంస్కరింపఁబడవలెను——జగత్కంటకులైన చండశాసనుఁడగు రాక్షసేశ్వరుని కరవాలమునకైనఁ జిక్కవలెను.—లోకోత్తర చరితుఁడైన శ్రీరామపాదాశ్రితుఁడనైనఁ గావలయును—కాని యొకనికుష్టమైనఁ దాళరాదు. అవ్యవస్థితులగు నన్నగారు నిన్న బరిషన్మధ్యమునుండి లేచి వెడలెడి యవగణనము సభాహృదయము గలంచక మానదు ( చూచి ) ప్రధానామాత్య పురస్కృతులగు చిన్నన్నగారు రాక్షసేశ్వరుని తోడను, తత్సుతుని తోడను, సంప్రతించుచున్నటులఁ దోచెడిని. కాలము మకూలమైనది. సమీపించెదనుగాక. ( సమీపించి ప్రకాశముగ ) రాక్షసేశ్వరా ! తమ్ముఁడు విభీషణుఁడభివాద మొనర్చుచున్నాఁడు.

రావ—తమ్ముఁడా ! సుఖంబుండుము.

విభీ—( ఆసీనుఁడై ) గతదినమున దిక్సూచకముగ నేనాడినమాటలలోఁ గలతప్పులను క్షమింపవేఁడెదను.

రావ—తమ్ముఁడా ! నీ తప్పిదమేమియును లేదు. కార్యాంతరమున సభాముఖమునుండి వెడలవలసివచ్చినందులకు నీవు నన్ను మన్నింపవలయును.

ఇంద్ర—ఏమేమి ! ఈయ భావవినయములు ! అభినయములు!! ఆంతరంగికములగు భావముల నీ సభాంతరమున దాచనక్కరలేదు. విశ్వాసము లెవ్వియో తేటతెల్లముగ వివరింపవచ్చును.

కుంభ—కుమారా ! పెద్దలు చర్చించెడి యంశములలోఁ బిన్నలు ముందంజనిడరాదు నీకేల నీతొందర ?

విభీ—ఆతనికిఁ దొందర కలుగనిమ్ము, కలుగకపోనిమ్ము నాకేంతే నియ్యఁగలదు. రాక్షసేశ్వరా! ఈయుబలాట మాపుకొనఁజాలను. నను వినవలయును. జ్ఞానవయోజ్యేష్ఠుఁడవగు నీకు విన్నవింపఁజాలను. ఆ మునునుఁ బెక్కుసారులు చెప్పియుంటిని. పదిపరినుకువరాదు. ఇదియు కడసారియని తలంచెదను. నాయది వ్యాజస్తుతికాదు. దయాసత్య శౌచ సమన్వితుండును, శమదమాది గుణసంపన్నిధియు, దిగంత విశ్రాంత యశస్సాంద్రుఁడును, నగు శ్రీరామచంద్రుఁడు ప్రాకృతుఁడుకాఁడు. భగవదంశసంభూతుఁడగు మహాత్ముఁడు, తపస్సిద్ధుఁడు; జీవన్ముక్తుఁడు. మఱియు, నిజదారపరత్వశీలుఁడు, సత్యసంధుఁడగు మహానుభావుఁడు, అహింసాతత్పరుఁడును, అట్టిసచ్ఛీలుపియెడల నెట్టి మహాపరాధమొనర్చితివి ! మహావిజ్ఞానివయ్యును నింద్రియలౌల్యమున వివేకదౌర్బల్యము నొందియున్నవాఁడవు, నీయట్టి జెట్టికెన్నఁడును జయము సేకూరనేరదు. పరమసాధ్వియెడలఁ బాపబుద్ధివహించినవాఁడవు. తత్తేజోనిహతిధ్వంసము గాకమానవు పశ్చాత్తప్తుఁడవై దరమెఱిఁగి మసలుకొనుము. మించినకార్యముఁ జక్కఁబెట్ట వలను పడదు. విచారించుకొనుము.—

ఇంద్ర—( స్వగతము ) ఔరౌరా! ఏమేమి ! అసంగతములు ( ప్రకాశముగ ) ఓయీ ! స్వామివోద్రోహ ! పరగుణకథన పరాయణా ! కన్ననోటికింత చేటేల ? కొంప్పియంటివిగాక. నష్ట మూరకుండురా ?

ప్రహ—(జనాంతికముగఁ గుంభకర్ణునితో) సౌమ్యా! చూచితివా! ఇంద్రజిత్కుమారుఁ డెటులఁ గార్యముఁ జెడఁజేయుచుండెనో?

కుంభ—ఆర్యా! ఇపుడు కర్తవ్యమేమి?

రావ—విభీషణా! మట్టుమీరి రట్టొనర్చెదవేల? నీయంత యెఱుఁగనివాఁడను గాను.

విభీ—అన్నా! నీకవిజ్ఞతారోపణ మొనర్చువాఁడను గాను. ఎఱిఁగి యెఱిఁగి యొనర్చిన యకార్యమునకు వగపోయుమని ప్రార్థించుచుంటిని.

రావ—(స్వగతము) వగపోతలు! (ప్రకాశ) తమ్ముఁడా! నీయభ్యుపపత్తికి మహానందము. అందునకు సర్వదాయువహితుఁడను.

విభీ—అవరజుఁ డాడిన యపచారమున కన్నగారు క్షమింపవలయును.

ఇంద్ర—(స్వగతము) ఉపశమించుటయు! క్షమించుటయు!!

రావ—నీలీల నెఱుఁగనివాఁడనుగాను. ఈయుపగోపనములేల?

విభీ—(అర్థోక్తిలో) జగచ్ఛత్రుఁడవగు నీ కెఱుఁగరానిదియుండ నేరదు. నానిశ్చితము సర్వజగద్విదితము. మత్ప్రార్థనాధీనమానసుండవై చేతులారనొనర్చినయఘమునకు పశ్చాత్తప్తహృదయుఁడవైన నయ్యెదవుగాక.—

ఇంద్ర—(అర్థోక్తిలో) కాదన్న!

రాప— అదియు సంభావ్యము

విభీ—అట్లుఁగాదేని నివియ నాకడసారిమాటలు

ఇంద్ర—(స్వగతము) నీకిదియ కడసారియట్లున్నది!

విభీ—నేను నీకిఁకఁ గొలువొనర్పఁజాలను

ఇంద్ర—(స్వగతము) ఓరీ! దౌర్భాగ్యుఁడా! మమ్ముమానెదవనుట కింత శాఖాచంక్రమణమేల?

విభీ—రాజద్రోహుఁడని దండించి ఖండించెదవుగాక!

రావ—(నిదానముగఁ దలనూఁచును.)

విభీ—బాహుబల బుద్ధిబలవైభవములఁ దలమిన్నవు. తరతమభావము నెఱుఁగనివాఁడవుగావు. మహార్ణవగంభీరుఁడును, కరుణో

దారుఁడయ్యును, దండవిధాయకత్వమున ననివృత్తధీరుఁడునగు శ్రీరా
ముని నీవెఱుఁగవనఁజాలను. అప్పుమహామహుని బలపరాక్రమసమృ
ద్ధియు, సహాయసంపన్నతయు, మీకెల్లరకును వ్యక్తపడియే యున్నది.
రామపరాక్రమ మెన్నుట తపనుఁడు తీక్ష్ణకరుఁడనుటయే! మహాతేజో
నిధివై, సకలదిగ్విజయమొనర్చిన పరాక్రమశాలివై, హేయమార్గ
ముఁ బట్టితివి. అవాచ్యము లొనరించుచుంటివి. నీకిది మేరకాదు. వ్రీ
పంచప్రవృత్తులు ధర్మాధారములగుటయు, భూతంబులు కర్మానుయా
తంబులగుటయు, నీవెఱిఁగినదియే. నీకు నేనెఱిఁగించుపాటి వాఁడను
గాను. నీతియును, పాపభీతియును గలిగివర్తింపుము. నీవ్యతిక్రమము
నిన్నుఁగడదేర్పఁజాలదు. పోడతెంచునిమిత్తములు నీవువిని, కని యుం
దువు. రామక్షితీశ్వరుఁడేతెంచిన వార్త వినియుండినవీవిట్లు చెలఁగఁ
జాలవు. నీదినములు పరిమితములు. నీవొనర్చిన మహాఘోరము నిన్ను
కఁగట్టి కుమపక మానదు. తెలిసెఱిఁగి మసలుకొనుము. మించినకా
ర్యము కర్పించరింపరాదు. జాగుసేయక రామపాదాశ్రితుఁడవై శర
ణువేఁడుకొనుము. రాముఁడే పరమేశ్వరుఁడు.

రావ—( కత్తిఁదూసి ఝళిపించుచు కోపమునలేచి )

గీ॥ క్రొవ్వి నోటికివచ్చిన కూతలీవు
కూయుచున్నావు నామ్రోలఁ గొంకులేక
చీలికలుగాఁగ నీనాల్కఁ జీల్చివేతుఁ
దుచ్ఛ! యిఁకనైన శీఘ్రమె తొలఁగవేసి

హీనప్రజ్ఞుఁడవగు నీకైననయ్యెఁగాక రాముఁడేమి! నాకుశరణ్యుఁ
డా! ఏమిదురతిక్రమము! కండకావరము!!

విభీ—( ముకిళితహస్తుఁడై ) రాజేంద్ర! నాయవినయము సైపవ
లయును, నీవనినట్లు శ్రీరాముఁడు నాకు శరణ్యుఁడు సర్వలోకాభిగ
మ్యుఁడు సర్వశరణ్యుఁడు- సర్వసంతాప్రిత.—

వ్రహ— ( రావణునిచేతిం బట్టుకొనియుండి ) రాక్షసేశ్వరా!
తామసమువలదు. గురుతెఱిఁగియుండుడు.

విభీ—మంత్రిసత్తమా! నీవేలవారించెదవు? శ్రీరామపాదా

తుండనగు నన్ను రాజద్రోహిగా నెంచఁగనొప్పను వారింపకుము, వారింపకుము,

ఇంద్ర—తాతా! నీవేలవిచారించెదవు! దండనార్హుఁడవని ద్రోహియె యొప్పుకొనియున్నవాఁడు,

కుంభ—నాయనా! ఇంద్రజిత్తూ! నీకేల తొందరపాటు,

విభీ—శ్రీరామభగవానుని యెడ నామనమప్పుడె లగ్నమైనది, జనకజా మనోహరునియందు నామనము సంక్రమించినది. రామవిలీనుఁడను, రాజద్రోహిని, ముమ్మాటికిని రాజద్రోహిని. వలయునేని నన్ను ఖండింపనిండు, కాదేని స్వైరవిహారమున శ్రీరామపాదాంతికమున కేఁగువాఁడను

రావ—(చేతిని విదలించుకొని కత్తి నివిడిచి) ఓరోరీ! స్వామిద్రోహీ! త్రిజగజ్జేగీయమాన మహాప్రతాప సంపన్నుఁలగు రక్షోవిరులకీర్తి మాయింపఁబుట్టిన నీదైన్యంపుఁగొలువు మాకేల? పోయిఁక యా రామాదులనే యాశ్రయించెదవుగాక. భీరువధంబునకుద్యోగించిన మత్ప్రతాపదీధితులకు కళంకము కలుగకుండుఁగాక

(అని కోపమున నిష్క్రమించును.)

విభీ—(కుంభకర్ణునుద్దేశించి) అన్నా! విభ్రాతృస్నేహితుఁడగు నీవిభీషణానుజు సైరించి యాశీస్సులను గ్రహింపుము. నేనిదే రామసాన్నిధ్యమున కేఁగుచున్నాఁడను—తాతా! ప్రహస్తా? కాలకర్మానుగతములగు కార్యములకుఁ జింతింపవలదు. నీవును నన్నుఁదీవింపుము.

ప్రహ—పూజ్యులారా! లోకైకవీరులగు మీరు మీమీస్వయంవ్యక్తిత్వములఁ గోలుపోవఁ జనదు. పౌలస్త్యులకు శుభంబగునుగాక—(కుంభకర్ణునుద్దేశించి) ఆర్యా! స్వధర్మనిర్వాహణ దీక్షితులకు లేశమాత్రమైనఁ గించవలను. ఇది శోచనీయమగుఅంశముగాదు. మహదాశీర్వైభవమున మనవిభీషణుండు వర్థిల్లుఁగాక (విభీషణునుద్దేశించి) నాయనా! నీకుశుభము. నీమూలమున మానవంశ మధికోన్నతి వహించుఁగాక.

విభీ—మాన్యులారా! నాకుశలవొసంగుఁడు. (నిష్క్రమించును)

కుంభ—ఆయుష్మంతుఁడా ! నీకు మేలగుఁగాక ! మాహృదయములు సర్వదా నిన్ననువర్తించును. పోయిరమ్ము. (నిష్క్రమింతురు)

విభీ—( ముందునకుఁ బరిక్రమించి స్వగతము ) ఆహా ! పులస్త్యవంశమా! హా! లంకామహారాజ్యలక్ష్మీ!! మీమీభావిపరిణామములెట్లు పరిఢవిల్లెడునో! ఎంతమంద ప్రజ్ఞుఁడనయ్యును మీవిస్తృతయశోక్షయలయములతో అస్మన్నామముసంక్రమింపఁ జేయఁజాలను. హీనదశనైన నోర్చెదఁగాక. నామూలమున మీకెట్టిహాస్యపకీర్తులు రాకుండుఁగాక—మీ దురంతవియోగమునైన భరించెదను. మీయశోధవళ కళంకము నీకన్నులఁజూడఁజాలను. నాయది సామర్థ్యలోపముగాని సాధనలోపమెంతయును గాదు. పరస్పరదూరీకృతులమైన మనల దృఢప్రేమానుబంధములు వియోగమున మఱింత బలపడును గాక— ఈదీనునకు శలవొసంగుఁడు— జగదారాధ్యుఁడవైన యో రామచంద్రా ! కులద్రోహియని శంకింపకుము. భ్రాతృవంచకుఁడని కలనైనఁదలఁపకుము— నేనెన్నఁడును రాజద్రోహినిఁ గాజాలను. లోకోత్తరచరితుఁడవగు నీకథామృతమువీనులారఁగ్రోలి, మనసారఁదనివిఁగని, నిన్ననుసరించువాఁడ—నీయనుచరునిఁగ నీనామసంస్మరణ మొనరించుకొనుభాగ్యము నాకొదవఁజేయుము. నీప్రాపున, స్వధర్మనిర్వహణ మొనర్చెదనుగాక ( భయసంశయముల నభినయించుచు ) ఏమి ? దోషాచరవంశ సముత్పన్నుఁడనై తత్సహవాసమున కలుషితుఁడను. కరుణాప్రసన్నములగు నీచూడ్కులు నాపై ప్రసరింతువా ?—( నిదానించి ) యేలఁబ్రసరింపకుందువు. శీలసమ్మార్జన మొనరించుకొనినవాఁడను. శరణాగతుఁడను. భక్తుఁడను, నన్నుఁ జేకొని యాదరింపకుందువా ! ఛీ ! నాకేల నీభయసంశయములు ఈతర్కవితర్కములు ఈయప్రతర్క్యవిచారములు ???—

గీ॥ దాశరథిపాదములె నాకుఁ దారకములు
రామచరణంబులే సుర రాజ్యపదవి
నీలవర్ణుని యంఘ్రులే నిలువనెలవు
జానకీపతి యడుఁగులే శరణుశరణు.

కాలయాపన మేల? నే నిఁక మహాత్ముఁడగు కైకసీదేవికడ కేఁగి ఈయుదంతము నెఱిఁగించియామెయనుమతిని బొందగలను. మరియు హరిభక్తి పరాయణుండను. నాయన్నయగు రావణున కిచట నావలని సేవలేదు గానఁ బరతంత్రుఁడను గాకుంటిని. రాముని సన్నిధానమునఁ జేరుటకు నే నిపుడే యేఁగువాఁడను (నిష్క్రమించును.)

ప్రథమాంకము—తృతీయరంగము—దక్షిణసముద్రతీరము.

[ ప్రవేశము—విభీషణుఁడు. అనుచరులు. ]

సీ॥ అతిభయంకరులైన యసురులఁ బరిమార్చి
కౌశికు యాగంబు గాచినావు
చటాత్రితిగానున్న జడదాయిల్లాలి
శాపమ్ముఁ బరిహరింపఁ బాపినావు
తండ్రిమాటనుగావఁ దరుణితో ననుజుతో
ఘోరకాననములఁ జేరినావు
ఖరదూషణాదుల ఖండించి మునిసంఘ
ముల సంతసంబునఁ బ్రోచినావు
గీ॥ అన్నదరుమంగ బలమేది యున్న భాను
తనయునిం బట్టమును గట్టి మనిచినావు
ఇపుడు నాపుణ్య మెయ్యదో యినకులేశ.
రామ! రఘురామ! గుణధామ! ప్రణుతనామ!!

మహాభాగ్యము! శ్రీరామసందర్శనమున ముక్తుఁడనై తిని. మిత్రులారా! రామసాన్నిధ్యము నొందుటకు నా మనమెంతయు నాతురపడుచున్నది. ఆతఁడే యుపేక్షించిన నేనీయర్ణవాంతరమునఁ జొచ్చి ప్రాణములు విడిచెదను. ఆహా! రామా! సకలజగదభినుతగుణధామా!! సంతర్పితశ్రితజనమనఃకామా. శరణు! శరణు!

(నిష్క్రమింతురు.)

[ ప్రవేశము—సుగ్రీవాంగదహనుమంతులు, శీఘ్రమున ]

సుగ్రీ—మిత్రమా! హనుమంత! ఇపుడిపుడే యిచటసంచరించు రాత్రించరరూపులు గూఢచారులేయని నీభావమా?

హను—అట్లుగాదో చెడిని.

అంగ—ఏసనింత నిర్భయముగ నంచరింతురా ?

హను—అదే వారు శ్రీరామ సమ్ముఖమున కేఁగుచున్నటులఁ దోఁచుచున్నది.

సుగ్రీ—ప్రమాదము ! ప్రమాదము !! అపస్మృతినుండిన, శ్రీరాముని కెంతహాని !

హను—( వారించి ) సైరింపుము ! సైరింపుము!! చారవర్గమును విధించుట యసంభావ్యమని రాజవచనము. పైని వారు చారులని నిర్దేశింపవవలెనుగదా ?

సుగ్రీ—ఔనౌను ! వారలవారి ననుసరింతమురమ్మా !

( నిష్క్రమింతురు. )

( తెర నెత్తఁగా సముద్రతీరమున సుఖాసీనుఁడగు రాముఁడును, దూరమున నిలిచిన లక్ష్మణుఁడును, ప్రవేశము )

శ్రీరా—దోషసంభరణుఁడయ్యును, స్వచ్ఛజీవనప్రదాతయై, సులభతరణీయుఁడయ్యును బాష్పప్రతిబంధకుఁడైయున్న ఈసరిద్రాజు అనుభవనిహీనులమగు మాబోటియుతకులకు రాజనీతినుపదేశించునటులఁదోఁచెడిని. అహాహా ! రాజోత్తమా! నీకుఁగృతజ్ఞుఁడను.—

[ ప్రవేశము—విభీషణాదులు ]

విభీ—( స్వగతము ) ధన్యోస్మి ! ధన్యోస్మి ! హృదయమా తొందరపడకుము. శంకాతంకములు వలదు.

[ ప్రవేశము—సుగ్రీవహనుమంతులు మఱియొకప్రక్కనుండి ]

సుగ్రీ—( హనుమంతునుద్దేశించి ) అరుగో వచ్చియుండిరి దానవులే !

హను—నాసంశయములు నివృత్తియయ్యె దేవా ! ఇతఁడే విభీషణుఁడు. ఈతని రాకవిధముచూడ వైరిపక్షమున గోత్రకలహమేదేని సంభవించెనా యనితోఁచెడిని.

సుగ్రీ—( నిదానించి నిట్టూర్పుఁబుచ్చి ) ఆహా ! ప్రాప్తి ! ఆర్యవిభీషణునవలెంగూడ నావలెనే సౌభ్రాతృభంగము వాటిల్లెనా ! ఇరువురకును శ్రీరాముఁడే శరణ్యుఁడా ! ( యోచించి )

రామభూపాలా! సర్వసుగుణంబులందువలె సౌభ్రాత్రమునఁ గూడ నీవు మాకాదర్శభూతుఁడవు.

లక్ష్మ—(రాముని సమీపించి) రక్షోవీరుల మాయాతంత్రము లన్నియు నేఁటితో నంతరించుఁగాక! రాజలాంఛనులగు పురుషవరేణ్యులారా! మీ రెవరు! మీ రాకకుఁ గతమెయ్యది? — సుగ్రీవాంగద హనుమంతులకు స్వాగతము!

విభీ—(స్వగతము) హేయమగు మాచరితమేమని వచింతును!

సుగ్రీ—మీరిట్లాలసించి మము శంకాన్వితులఁ జేయక మీ యుదంతముల నెఱిఁగింపుడు.

విభీ—మహనీయులారా! రాక్షసేశ్వరుఁడును, పౌలస్త్యకులసంభూతుఁడునగు రావణుని కనిష్ఠసోదరుఁడను. విభీషణుఁడనువాఁడను. సాధుజనకంటకవర్తియు పాపనిర్భీతుఁడునగు నాతనిచే జటాయువధంబును సీతాపహరణంబును గావింపఁబడియె. దుష్టరాక్షసస్త్రీపరివేష్టితయై యామె రావణాధీనమున బంధింపఁబడియున్నది. అమ్మహాదేవిని రామార్పణము సేయుమని యనేకవిధంబుల నయభయంబుల నాతనికి బోధించి చెప్పితిని. మృత్యుప్రాపితుఁడగు నా దురతిక్రముఁడు రోగికి పథ్యమువలెనున్న నా హితవాక్యములు సరకుగొనఁడయ్యెను. అతనిచే నీచసేవకునికంటె హీనముగ నధఃకరింపఁబడి, దారాపుత్రాదుల విడిచి రాఘవాశ్రయము నొందవచ్చినాఁడను. మహాత్ముఁడును, సర్వశరణ్యుఁడును, నగు రాఘవునకు విభీషణాగమనము నెఱింగింపఁ బ్రార్థించుచున్నాను. ——

సుగ్రీ—(అర్ధోక్తిలో) (కోపమున) రామనరేంద్రా! నిశ్చయమిది. వైరియొకఁడు మాటునవచ్చి మనమఱుఁగుఁ జొచ్చెను. అదునైన సకాకముల సంహరించు ఘూకము తెఱఁగున సంహరింపఁగలవాఁడు. అరిందమా! షడ్గుణైశ్వర్యనిధివగు నీ రాజనీతిజ్ఞతకు తెలియనిదేమి? అప్రమత్తుఁడవై మెలఁగవలయును జుమా! ఈ రాక్షసులు వీర్యసంపన్నులు, కామరూపులు, కడుమాయాఢ్యులు. వీరల నెంతమాత్రమును నమ్మఁగాదు. ఇది నీ కనుభవైకవేద్యమే? ఇతఁడు రక్షోధీశుఁడగు రావణ

ప్రేషితుఁడు గావలయును. మందిరాంతర్గతుఁడై, మిత్రభేదమొన ర్చునొండె, విశ్వసించి మైమఱచిన జక్కాఁడునొండె; ఇది నానిశ్చయము, శత్రుదుష్ప్రాపితులమై, వనచరవీరులగు మనమిత్రులను నమ కూర్పవలెను, జన్మతః రాక్షసుఁడై మనకుఁబత్యక్షవైరియైన రాక్ష సేశ్వరునకుఁ దమ్ముఁగుఁబుట్టినయీతని నమ్మనెట్లుఁజనును ? రామ భద్రా ! పరివారసమన్వితుఁడై రావణానుజుఁడగు విభీషణుఁడు మీ శరణు జొరవచ్చినాఁడట ఏమియాజ్ఞ?

శ్రీరా—శ్రేయఃకాములును, ధీవిచక్షణులును నగు మీవంటి విబుధవరేణ్యులు మిత్రాకార్యాలోచనములం దుపదేశించుట స మంజసము.

అంగ—సర్వజ్ఞుండవగు నీకు మేముపదేశించుపాటివారముకాము. అభిమానించి యడిగితివిగాన జెప్పుచుంటిని. వైరివర్గమునుండి వచ్చిన నీతఁడుసంశయాస్పదుఁడు. ఎట్టకేలకుఁగాని విశ్వాసపాత్రుఁడుగాఁడు.

ఆ॥వె॥ కుటిలుఁడెపుడు మిగుల గూఢముగానుండి
సమయమైన వేగ సంహరించు
పట్టుసందుఁబొంచి వచ్చుకీటకముల
పొట్టనిడెడు సాలె పురుగువోలె.

హను—రామభద్రా ! సదసద్వివేచనదక్షుఁడవగు నీకొరులెఱిఁ గింపఁబాడిగాదు. నీవు సమ్మదుగుట మాయందలి గౌరవభావమున నేకానిమఱియొండుకాదు. స్వరూపస్వభావములయందు లేశమాత్ర మేనియుఁ గపటముగాన్పింపని యమ్మహనీయుని శంకించుట నీతికానే రదు. అంగదుఁడాడినటుల నిజస్వభావమును గప్పిపుచ్చుట సాధ్యము కానేరదు. నిష్కళంకస్వభావుఁడు గాకుండెనేని యింతనిస్సంశయము గ రానోపఁడు. స్వపరతారతమ్యమెఱిఁగిన విజ్ఞానియగుటనే లోకవి ద్రావణుఁడగు రావణునిఁ బరిత్యజించి, సాధుపరిత్రాణుఁడగు రామచ ంద్రుని శరణుజొచ్చినవాఁడు,

శ్రీరా—మారుతీ ! నీమాటలయందలి సత్యమును నే గ్రహిం చితిని. విభీషణుఁడు విశ్వాసపాత్రుఁడనియె నామతము.

సుగ్రీ—రఘువీరా ! అదేటిమాట ? భ్రాతృవర్గమును పరిత్యజించిన వానిమనము స్వీకరింపఁదగునా ? నేఁడు వారినైన రేపట మనల గావింపవచ్చును.

శ్రీరా—సంశయమునొందఁబనిలేదు. ధర్మానురక్తుఁడగుట దానవేశ్వరునితో నేకీభవింపక వచ్చియుండఁబోలును దైత్యేశ్వరుఁ డీతని సైపఁడయ్యెను.

ఆ॥ వె॥ భ్రాతృలోకమందు భరతునిబోలంగ
మిత్రవర్గమందు మీఱనిన్ను
ఆత్మజాతులందు నరయరాఘవులట్లు
ధరణిలేరులేరు తథ్యమిదియు.

సుగ్రీ—అయ్యో ! ఎంతయమాయికత్వము ! ఆదుష్టోరగప్రేషితుఁడై వచ్చియుండిన ?—సహజదుస్స్వభావులగు వీరల నమ్మఁజనదు. ఇతఁడు మనయొద్దనుండెనేని ముప్పువాటిల్లును. అనుచరులతో నితని వధించుట యుక్తము.

శ్రీరా—ఇతఁడు వంచకుండుకానిమ్ము, కాకపోనిమ్ము. మనకెట్టి హానియును రాఁజాలదు.

అదిగాక శరణాగత పరిపాలనబిరుదాంకము మారఘుకులీనులకు రుచిరాభరణము. దుష్టుఁడైన నయ్యెఁగాక—మహాభిభూతుఁడైనను భయోద్రేకమున శరణుఁజొచ్చిన వైరిని ప్రాణపణముననైన రక్షింపవలెను. ఎఱుకఁగలిగి యుల్లుచేయనినాఁడా దురితఫలము కట్టికుడుపక మానదు. మీఁదుమిక్కిలి వధ్యుఁడైనఁ బుణ్యాఫలము హరించును. అభయమీయమి పాతకమెంతేనికలదు. అదియు నిహపరవినాశకరము. కాన నేనిప్పుడితని కభయమిచ్చుచున్నాను. ఇవ్విభీషణుఁడె యననేల ? ఆరాక్షసేశ్వరుఁడైన రక్షింపఁబడగలఁడు. రఘుకులంబునకు కళంకము కలుగకుండుఁగాక. ? ( విభీషణునివంకఁజూచి )

శ్రీరా—చ॥ హాహాహరిలక్ష్యమైనను దశాస్యుని సంగరమందు గూల్చి నీ
కిరవుగనిత్తులంక దనుజేంద్ర ! ధరాదులు సాక్షులిందుకున్ !

లక్ష్మ—శరణనిశావచరుండు భువిజాతనొసంగిన వో నిదేటు?

శ్రీరా— — — — నా

పురమును వానికిచ్చి వనభూములనుండెద సంతసంబునన్.

లక్ష్మణానుజా ! ఇదే ! విభీషణునభిషేకించెదను నీరంబులు గొని తెమ్ము !

లక్ష్మ—(లోనికేగి జలపాత్రిధారియై యరుదెంచును. )

శ్రీరా—సౌమ్యా ! విభీషణా ! (సుగ్రీవుఁడు విభీషణుని దోడ్కొని తెచ్చి రామునియెదుటనిలుపగా విభీషణుఁడు రామునిపాదములపై వ్రాలును. రాముఁడు విభీషణుని పైకెత్తి కౌఁగలించుకొనును. ) వత్సా ! నేఁటినుండి నీవు మాకభిగమ్యుఁడవు, హితుఁడవు, బంధుఁడవు నైతివిగాన నిన్ను మాతమ్ములలో నొకనిగాఁ జూచుకొనియెదను. (జలమును గ్రహించి ) పౌత్రిజ్యమును పూజ్యమును నగు లంకాసామ్రాజ్యలక్ష్మికి నిన్నభిషేకించితిని.

ఉ॥ దానవరాజ ! నీవికను దారమనస్కులు పాండితీధనుల్,
దీనజనాశ్రయుల్, తపనతేజులు, సచ్చరితాగ్రగణ్యులౌ,
మానవనాథులట్లు జనమాన్యుఁడవై యసురాళికార్యముల్
బూనడగించి లంకఁగడు పూజ్యతనేలుము ఖ్యాతినొందగన్.

విభీ—కాకుత్సవంశాబ్ధిచంద్రా ! నీకు జయమగుఁగాక ! నేటినుండి పౌలస్త్య కాకుత్సవంశము లేకీకృతములై యన్యోన్యసఖ్యసంపత్తి వలరుఁగాక.

శ్రీరా—వత్సా శుభము ! శుభము !

సుగ్రీ—రఘుకులపీఠులనోటనుండి యిట్టిభవ్యవాక్కులు వెడలుట యేమాశ్చర్యము ! రాజశిఖామణీ ! నాయాంతర్యమున విభీషణు నెంతమాత్రమును శంకింపలేదు. అతనిజాడలెల్ల నే గుర్తించియుంటిని. మహాత్ముఁడగు విభీషణుఁడు మనకు సమ్మానార్హుఁడు. ఇఁక శుభమగుఁగాక

( తెరదిగును )

తృతీయరంగము:—( లంకాద్వీపమున ) రావణునికొలువుకూటము.

[ మంత్రులాసీనులై యుండగా ప్రహస్తుఁడు ప్రవేశించుచు ]

ప్రహ—( స్వగతము ) నిశ్చలధైర్య మహిమాన్వితుండగు త్రైలోక్యైశ్వరుఁడు మహాత్ప్రభావమునకైనఁ దొల్లి గదల్పఁబడకుండియు విషయలౌల్యగతుఁడగుటచే నిఁక ముందు క్షుద్రవీర్యమునకైన లోఁగవలసివచ్చునేమోయను భీతి పొడముచున్నయది, మహాప్రవాహముచేనైన భేదింపబడనోపని యమ్మహాచలము నేఁడెట్టిపిన్నపాయలచే క్షయింపఁబడి లయించునో? యని చిత్తము తత్తఱఁబడు చున్నయది. హా సౌభాగ్యలక్ష్మి! మాతేనియెడ విముఖతనొందితివా! (మంత్రులను సమీపింప వారలు ప్రత్యుత్థానమొనర్తురు, అందరు నాసీనులగుదురు.)

ప్రహ—మంత్రిసత్తములారా! స్వామికార్యనిర్వహణ తత్పరులగు మీకు నేఁజెప్పదగినది లేదు. రక్షోవీరుని మంత్రాంగమునకు తీరికలేని కాలమువచ్చినది,

1 వమంత్రి—మహాత్మా! శ్రద్ధాన్వితులము; ఏమియాజ్ఞ?

2 వమంత్రి—సచివాగ్రణీ! నేఁడేమి?

ప్రహ—త్రేఁడు మనయీదేశముల మన్నింపమికిఁదోఁడు దుర్విగ్రహుఁడాయెను, ఆగతానాగతములు గురుతెఱుంగక యుద్ధవిముఖుఁడై యున్నవాఁడు, నేటరేఁపటరానున్న మహాసంగ్రామమెట్లు తీరునోయని సంశయాకులుఁడనై యున్నాను,

1 వమంత్రి—చారచక్షుఁడును, విచారదక్షుఁడునగు మనఱేనిఁ గొంచెపఱతువేల?

2 వమంత్రి—ధీసత్తమా! మీయంశమేమియో విస్తరింపఁ బ్రార్థింతును.

ప్రహ—క్రొత్తవిషయమేమియును గాదు,

[ ప్రవేశము—దౌవారికుఁడొకఁడు, ]

ద్వా—జయము జయము మహామంత్రిగారికి దైత్యస్వామి విచ్చేయుచుండెను.

( మంత్రులాసనములనుండి లేచుచుండగా సపరివారుఁడగు రావణుండును ఇంద్రజిత్తును ప్రవేశింతురు. అందరు నాసీనులగుదురు)

రావ—మంత్రిసత్తములారా! పదచ్యుతుఁడైన విభీషణుఁడు రామునిఁజేరెనని చారముఖమునవింటిని, కులదూషణుండగు నిట్టి నీచుని నేఁ జేతవిడిచిపుచ్చుటచే నామనసెంతయు ఖేదించుచున్నది.

ప్రహ—రాజేంద్ర! గతమునకెంతయు వగవపలదు. విభీషణుఁడు మన కెట్టిహానియు నొనర్పఁజాలఁడు.

ఇంద్ర—నాన్నగారు చనినవాని లెక్కఁగొనఁబనిలేదు. కుల వృద్ధులగు ప్రహస్తాదులును అతిమాత్రవీరులగు కుంభకర్ణాదులును గల సేనకెదురొండుగలుగునే?

రావ—కుమారా! వైరివలనివారు మనకడకు వచ్చుటయు, మనవారలు వారఁజేరుటయు నను రెండును, మనకనర్థదాయకములు గానోపును. ఎదిరి గుట్టుమట్టులెఱుఁగుట, కిట్టిరాకపోకలే ముఖ్యకారణములు.

ప్రవేశము— అంగదుఁడు ( నిర్భయుఁడుగ దలనూపును. )

రావ— ఎవ్వఁడావచ్చినది? ఎట్లారాఁగలిగెను?

ప్రహ—ఓయీ! నీవెవ్వఁడవు?

అంగ—దుష్టశిక్షణ శిష్టరక్షణ దక్షుఁడగు శ్రీరామచంద్రుని దూతను. వాలితనయుఁడను అంగదనామధేయుఁడను.

రావ—ఏటికివచ్చితివి?

అంగ—శ్రీరామచంద్రుని సందేశమును దెలుపుటకు,

ఇంద్ర—ఏమది!

అంగ—ఆలింపుము.

"సీ॥ జలజసంభవ వంశ సంభూతుఁడవు విశ్ర
వసునకుపుత్రుఁడ వసురపతివి

వేదవేదాంగ సద్విద్యాధికుండ వత్యలఘు
తపోనిధి వతిబలుండవు
ఫాలలోచన పాద పంకజమకరంద
పానాభిరతుండవు జ్ఞాననిధివి
భారతీశ్వరలబ్ధవరవినిర్జితనిర్జ
రాధీశుండవుమహా హావచణుండవు
గీ॥ అయిన నీకిట్లు పరకాంతలందు కోర్కె
తగదు తొల్లింటి వారల దారినేఁగి
వారివలె సద్యశంబును వడసియుందు
నిందునుంగూడ సుఖముల నందుమయ్య. ”

ఇంద్ర—వింటిరా! రామవచనము. మేలు మేలు. ధైర్యముడిఁగె, దైన్యమరుదెంచె, వింటిరా స్తోత్రపాఠములు, ఆదియే శ్రీరాము నిశౌర్యము. నేఁటికి తెల్లమైనది.

రావ—ఐనదా! రామునిబంటుతనము బట్టుతనముగ మారినదా!

అంగ—ఓయీ! ఇంకనువినుము ఏలతత్తరఁపడెదవు.

* “ మ॥ కడిమింబోరికి శూరతంగడఁగిరా! కాదేనివై దేహినే
గడవం దెచ్చితిఁదప్పుగావుమని లంకారాజ్య మొప్పించి వె
ల్వడి ప్రాణంబులు గాచికొంచువివిజుల్ సంతోషముంబొందనె
వ్వుడకైనంజనుమా! విభీషణుఁడురాజవ్వీటికిఁ రావణా. !”

ఇంద్ర—ఏమి! వానికండకావరము. అక్కడక్కడ దిక్కులేని రక్కసులయుక్కడంచిన మాత్రముననే విఱ్ఱవీఁగుచుండెఁగా! మాప్రతాపదీధితుల నెఱుఁగడో? వినఁడో.?

సీ॥ దేవతలనుగొట్టి దేవనాథునిబట్టి
వినువీథినీడ్చుట వినెనొ లేదొ?
దిగ్దంతులనుగొట్టి దిక్పాలురనుబట్టి
భీతినొందించుట వినెనొ లేదొ?
యాజులఁబడఁగొట్టి హవ్యంబులనుబట్టి
విడువక మెసవుట వినెనొ లేదొ?

* ఇది భాస్కరునిది.

ధాత్రీధవులఁగొట్టి తన్వంగులనుబట్టి
వేడుకనొందుట వినవోలేదో ?
గీ॥ మారుతినిబట్టి తోకఁను మంటఁబెట్టి
వీధులందునఁ ద్రిప్పుట వినవోలేదో
వినియుమరచెనో మరచిన వేఁగనేఁగి
తెలుపుమాభీతి నొందక దెల్లముగను.

రావ—సకలదేవదానవ సంహారణ చణదోర్బలుఁడనగు నేను ఒకమాటమైకుని సరకుసేతునని తలంచితిరా! ఏమిభ్రాంతి

సీ॥ వక్రించిన దిక్కుంభికుంభముల్
గజగజలాడ జగంబులెల్ల
ఎగమీటివిసరనే తగకుల శైలముల్
యంభోధియంభస్సు లవనిమ్రింగ
దిర్దిరందిప్పనే త్రిభువనగోళముల్
ప్రాణిసంఘమ్ము చేట్పాటునొంద
బట్టి బంధింపనే పంచభూతంబుల
హరిహర బ్రహ్మ లాహాయనంగ
గీ॥ మలఁచియరికట్టకుందునే ప్రళయకాల
ఫాలలోచనఫాలాగ్ని కీలలొకట
ఆత్మశక్త్యాక్రమితభూనభోంతరాళు
ఘనబలోద్ధతు నన్నెమిఁగాదలంచె.

అంగ—రావణా! రావణా! రాముఁడు సామాన్యుఁడని తలంపకుము. నీబీరములట సక్కఁబెట్టు రాఁజాలవు.

గీ॥ కార్తవీర్యార్జునుఁడుఁగాదు కట్టివిడువ
వాలిగాడుర తోఁకను బట్టివిడువ
జానకీపతి బాణము చంపకుండ
విడిచిపోవదు నామాట వినుము! వినుము. !!

ఇంద్ర—లెండు, పట్టుఁడు, కట్టుఁడు, కొట్టుఁడు, వధింపుఁడు.

రావ—ఏమిరా కండకావరము! లోకైకవీరులగు రక్షోవీరుల

సమక్షమున చవటమనుజుల ప్రతాపమును జాటుచుంటివా! (మంత్రిని జూచి) ఓయీ చూచెద వేల! వీనిం బట్టి వధింపుము.

ప్రహ—అరిందమా! దూతయగుట నిట్లువచించె దూతను వధించుట కుద్యోగింపకుఁడు.

రావ—అయినఁ దోల్లిఁటివానివలెనవమానపరచి పంపివేయుఁ డు.

అంగ—సెహబాస్.

సీ॥ అర్జునుతోఁబోర నరిగివానికినోడి
యవమాన మొందితి వల్లనాఁడు
కైలాసగిరినెత్తఁ గడఁగి శంకరునిచే
నవమాన మొందితి వల్లనాఁడు
వాలిఁ బట్టఁగ నేఁగి వార్ధులలోఁ గ్రుంగి
యవమాన మొందితి వల్లనాఁడు
పూబోండ్లపైఁ గేఁగఁ బుర్వునినలిసెఁగా
నవమాన మొందితి వల్లనాఁడు
గీ॥ ఇట్టియవమానముల నొంది యింక నైన
లజ్జనొందగఁ బరుల బరాభవించు
ననెడితలపేల గలిగెనో యసురనీచ
మదముచేవాని నన్నిఁటి మరచినావా?

రావ—మసలవలదు. పట్టివధింపుఁడు.

అంగ—ఓయీ! వధించుటకు నన్నెవ్వని గాఁ దలంచుచుంటివి.

గీ॥ నిన్ను వాలంబు నఁగట్టి నీరధులను
స్నానములు జేయుచుంతెఱఁ జావఁ ద్రిప్పి
దయనువిడఁచిన వాలినందనుఁడ నన్ను
నెదిరిపోరెదు వీరుఁడీ యిలఁ గలాఁడె

ఇంద్ర—ఓరీ! వదలుబోఁకా! (మంత్రులు పట్టుదురు)

అంగ—మాఁటలు పోఁటులుగావు (అని రావణునితన్ని వెడలును.)

—గద్య— (తెరదిగును.)

ఇది శ్రీమంగిపూడిభీమశాస్త్రితనూభవ శ్రీరామచంద్రశాస్త్రిప్రణీతంబగు విజయరామ నాటకమునందు ప్రథమాంకము.



# ✻ విజయరామము. ✻

## ద్వితీయాంకము.

### ప్రథమరంగము—అశోకవనము.

[ ప్రవేశము. రాక్షసాంగనలతో సీత ]

మొదటిస్త్రీ—ఏమే! నీకు ప్రాణములయందాసలేదా? చెప్పెడువారు నీపాటివారుగారా? రాజ్యములేక—పర్ణశాలలో నుండి—దుంపలు దినుచు—కాలముగడుపు జోగిపై నేటికే ప్రేమ!

రెండవది—చూచితివా! మందోదరీదేవి విభవమును. అడుగులకు మడుగులొత్తు దాసీజనము—ఆపాదమస్తకము మణిమయాభరణములు—రాక్షసేశ్వరుని యాదరణము—అట్టి భాగ్యమున ఘుమమ్మగుంగులు నీవు లభింపనుండ, వలదనుటకు నీవెంత నిర్భాగ్యురాలవే!

మూడవది—నిర్భాగ్యురాలని వేరుగననేల? కావుననే అత్తవారింట నడుగుపెట్టినతోడనే యడవులందిరిమ్మరు ప్రాప్తి భర్తకుం గలిగె (సీతతో) ఏమే సంగనాచీ! నీపట్టుదల విడువవా? ఇంకెక్కడి రాముడు? ఏమనియెదవు?

మొదటిది—ఓమొండీ! మొరకు! ఊఁ! పలుకవేమే? వలదుసుమీ! చెడకుము. మా రావణుని దేవివై సుఖింపుము.

సీత—అమ్మా! నన్నిట్లేల నొవ్వనాడెదరు? భక్షించిన నన్నొక్కసారి భక్షింపుఁడు. రామా! మేఘశ్యామా! సుగుణధామా! నీయర్ధాంగినే! నీవే లోకమని—నీవే జీవమని—నమ్మియున్న నీపదదాసినే; వచ్చి కాపాడవా? వీరి దారుణాలాపములు వినఁజాలకుంటిని, శరణాగతపరిపాలన బిరుదాంకితుఁడవే! ఆర్తత్రాణపరాయణుఁడవే!

అహో ! ఒక్కయబలను రక్షించుట నీకు భారమా ? వలదనినను నీతోవచ్చితినని కోపమా ? లేక నాపాపమా !

రెండవది—నీమేలునకై చెవ్వచుండు మాప్రలుకులు దారుణాలాపములా ? రాముడువచ్చి నిన్నురక్షించునా ?

సీత—( వారిమాటలనువినకయే ) కాదుకాదు నామనోరాముడా! లోకైకవీరుడా! రాక్షసాంతకుడా! నన్నురక్షింపరాడా ! నావియోగము నొకక్షణమైన సహింపజాలడే నాకొరకెంత పరితపించుచుండెనో ! మొన్న మారుతివచ్చి " భుజింపడు నిదురబోడు ఒకవేళ నిద్రబోయినను నీరూపమునేకాంచి త్రుళ్ళిపడి, లేచి, పరితపించి, సోలుచుండు" నవిచెప్పెగదా ! హా రామా ! నాకొఱకెట్టి యవస్థ నొందుచుంటివో,

మూడవది—పాపము నీవేగిరపోదాద్రువా ?

సీత—రామా ! రామా ! రామా !

మొదటిది—ఏమే ! రాముడువచ్చి నిన్నురక్షించునా ? నీవాతనిచెంతజేరి కలుసుకుందువుకాబోలును? ఏలనే యీయడియాస ?

రెండవది—సీతా ! నామాటలాలించుము. ఇంద్రాణిపదవికంటె నెక్కుడునుమీ ! మందోదరీదేవి నీపదదాసినుమీ ! మణిమయాభరణములు ధరించి మాసేవలగొనుచు, మహీశాశిరోరత్నమవై సుఖింపుము.

సీత—అమ్మా! మీకు వందనమాచరించెదను. నన్నేల మ్మాటిమాటికి నిటులబాధించెదరు( ముందునకుజూచి తనలో) అక్కటా ! ఈ కూర్రుడరుదెంచె, వీనిదురాలాపములు శ్రవణకఠోరములు, మానసపుటభేదనములు, విధాతా ! ఇట్టినికృష్టజన్మములు నాకేలనొసంగితివి

[ ప్రవేశము—రావణుడు. ]

రావ—మనోహారిణీ ! నీలోనీవే మాటలాడుకొనుచుంటివి నీవాగమృతధారల శ్రవణరంధ్రములనింపి నన్నానందింపజేయుము. ఇంతిపంతమా ! మదనుడలరుతూపుల మదిగాడసేయుచుండె, కలికీ చిలుకలకొలికీ ! నీయాలింగనసౌఖ్యంబపేక్షించితి, నన్నునీదాసుని

గా నేల త్రొక్కుము.

సీత—( తృణమొకటి యెదుటనుంచుకొని ) నీవిట్టిపాపకృత్యమునకుఁ జొల్పడి నీకులమును, కీర్తిని, నిష్కారణమేలఁ జెడఁగొట్టుకొని యెదవు. మీఁదవచ్చు పరేతనాయకుని దండనము దలంపుము. నామాటలాలించి నన్ను రామునికర్పించి యారఘువీరుని శరణుఁజొచ్చి సుఖింపుము. దండధరుని బారిదప్పి మోక్షాపేక్షుఁడవుకమ్ము.

రావ—సరిసరి. ఇదియా నీయూహ ? పాపమనియా! భీతిలుచుంటివి ! స్వర్గసౌఖ్యముల నపేక్షించుచుంటివా ! స్వర్గాధినాథుఁడగు పురందరుఁడు నాపాలికావు. తదనుచరులగు దిక్పాలకులు దిక్కుతేక నాచేఁజిక్కుపడినవారు. స్వర్గము నాకరతలామలకము. సారసాక్షీ ! సంకోచింపనేల ? రంభాదులు నాకూడిగపుఁగత్తెలు. నాశ్వరసౌఖ్యములకంటె స్వర్గసౌఖ్యము లెక్కుడనియా, నీయూహ ? లేదు మోక్షమందువా ! ఏదీ ? మోక్షమెచ్చట నున్నదో చూపింపుము. మోక్షాధినాథుఁడెవఁడు ? ముదిమిచే మదిదప్పిన ముసలివారిమాటల నా పాటించుట ?

ఉ॥ మోక్షము మోక్షమంచు మదిమెచ్చుచునుందురు గానిచూపఁగా
దక్షుఁడొకండునుంగలఁడె ? దానినిజూచిన వారినైన నీ
వీక్షితిఁజూచినావె ? యిఁక నేటికి మాటలు సారసాక్షి ! యా
మోక్షము గీక్షముల్ విడిచి మోదముతోఁ గరుణింపుమానన్.

కానుపింపనిదానికై కడగండ్లఁబడెద నేమి ప్రయోజనము ? సకల లోకజేగీయమాన పరాక్రమశాలినగు నన్నిటులఁజూచుట నీవంటి మోహనాంగుల కుచితముగాదు. నీనవపల్లవ కోమలశరీరము నాలింగనము సేయఁ—

సీత—( చెవులుమూసుకొని ) హా రామా ! హా రామా ! హా రామా !

రావ—గాంక్షించిన నన్నుఁ గృతార్థునిసేయుము, బ్రహ్మాదిప్రశస్తుఁడను—రాక్షసనాథుఁడను—త్రిలోకవిజయుఁడను, నాకోటివాని మన్నన నీకుఁ బ్రాప్తించుట కడుదుర్లభము. కారుటవేర్వులఁదాపురము

డి కందమూలాదులు భుజించుచుండు నిన్నుఁగని సైపనోపక, నీమేలు నకై—నీసుఖమునకై—నీసంతోషమునకై—నేనింత చేయనీ కేలనింతపంతము? సంతసమున నాసరసఁ జేరి యారువదికరముల మన్ననఁ బాత్రురాలవై నీవుసుఖించి నన్ను సుఖపఱుపుము. ఆజడదారిచెంత నీవుండరాదు. శిరీషకుసుమ కోమల ముగు నీయంగము కందిపోవుట నీకిది పాడియా? మరియొకమాట. నీవాజడదారి కడఁజేరి జిగురులంబోని నీనఖంబులతో జడలుచిక్కులు వాయదువ్వ నవుడు నీనఖాంకురములు మొక్కవోకుండునా?

సీత—( చెవులుమూసుకొని ) ఈశ్రవణకఠోరములగు పలుకులు చాలింపుము నామానంబాలించి పురంబున కరుగుము.

ఉ॥ రాముని లోకపాలకుని రాక్షసవంశ వినాశదీక్షితున్
భీమసమానవీరు నతభీకరవైరి ధరాదినాథు, నా
కామసమానరూపు జితకంజదళాక్షుని నీలవర్ణునిన్

[ ప్రవేశము: విద్యుజ్జిహ్వుఁడు. రామలక్ష్మణుల కృత్రిమశిరంబులును, ధనస్సులును విడిచిపోవును. ]

రావ—కామినిచాలుస్తోత్రములు గాంచుము విండ్లును మస్తకంబులున్

సీత—(ఆతురతతో ముందునకు లాగికొనుచు) ఎవ్వరివి! ( చూచి ) హా! రామా! లక్ష్మణా! ( మూర్ఛపోవును. )

రావ—ఈమె మూర్ఛిలెను. కార్యాలోచనమేమియును స్ఫురింపకున్నయది. సరియె ముందుయోచించెదనుగాక. ( నిష్క్రమించును. )

(ప్రవేశము త్రిజట)

త్రిజట—భూజాతయు,! లోకమాతయునగు నీమెకెట్టియిడుములు సంభవించెను. ( శిరస్సులను విండ్లను చూచి విస్మయముతో ) ఇవియేమి? ( ఆలోచించి ) సరియే! ఇవి మాయావియగు విద్యుజ్జిహ్వునిచే నిర్మింపఁబడిన కృత్రిమశిరంబులై యుండనోపు. ఇవి రామలక్ష్మణులవేయని సీతభావించి మూర్ఛిల్లియుండును. ( సీతంజూచి ) అమ్మా జానకి! తెలివినొందుము. విచారింపకుము. ఇవి నిన్ను వంచింపఁదెచ్చిన కృత్రిమశిరంబులు. చూడుము! చూడుము!! మాయనుగుచున్నది

సీత—ఏమేమి? కృత్రిమశిరంబులా? నిజమే? కృత్రిమశి.

ములా ? హా ! రామా ! అమంగళము ప్రతిహతమగుఁగాక. అమ్మా! త్రిజటా ! ఈవిచారసాగరతరంగముల నుత్తరించుటకు నాకొఱకు విరించి నిన్నొక తెప్పగాఁగల్పించెను. లేకున్న నీయసురుల మాయాపరంపరలకు నాయసువులీవరకే యంతరించియుండుఁగదా!

త్రిజ—తల్లీ ! సీతా ! నీపావనచరణారవింద సేవాలేశమున నా జన్మము ధన్యతనొందెను.—.—అమ్మా ! నీవింక నావంతయువంత నొందనక్కఱలేదు. అచిరకాలమున శ్రీరామసాన్నిధ్యము నందఁగలవు. దాశరథులప్పుడే సముద్రోత్తరణ మొనరించి సకలవానరచమూసమేతులై రణరంగమున రక్కసులఁ జక్కాడుచున్నారు. నేనిప్పుడు మందోదరీదేవియొద్దకుఁ బోవలయు. శీఘ్రముగనే మరలవచ్చెద సెలవిమ్ము.

సీత—నీవు నాచెంతనుండి సంతాపోపశమనోక్తులచే జీవితాశగలిగించుచుంటివని సంతసించుచుండ నన్ను విడిచిపోయెదవా ?

త్రిజ—లేదమ్మా. శీఘ్రముగా వచ్చెదను,

( నిష్క్రమించును. )

తెరదిగును.

ద్వితీయరంగము— యుద్ధభూమి.

[ ప్రవేశము—కోపముతో నిలు నిలుమను పద్యమును జదువుచు లక్ష్మణుఁడు—వారించుచు రాముఁడు ]

చ॥ నిలునిలు పోఁదుబోఁగలవె నీచ ! దురాత్మ ! మదాంధ ! దానవా!
జలనిధిలోన డాగినను, సారసమిత్రుని ప్రాపునొందినన్,
బలిసదనంబుజొచ్చినను బట్టి, చలంబున, జీల్చి, చెండి, నీ
పలలముఁగాక ఘూకములు భక్షణసేయఁగనీయకుందునే,

రాము—( లక్ష్మణుని చేయిఁబట్టుకొని ) అనుజా ! భీతిచే వెన్నిచ్చి పారుచున్నవాని వెన్నాడుటేటిన్యాయము ? వలదు ! వలదు !!

లక్ష్మ—అగ్రజా ! విభీషణాలాపముల నాలించితిరిగదా

రాము—ఆడప్రకృతి—

[ ప్రవేశము—ఇంద్రజిత్తు. ]

లక్ష్మ—( నివ్వెరపాటుతో ) ఎవరచట ?

రాము—ఎవ్వరును లేరే ?

లక్ష్మ—ఇందెవరో చరించుచున్న తుల షథధ్వని వినవచ్చినది.

రాము—కాన్పింపరే ?

ఇంద్రి—(తనలో) ధనుర్ధరులగు రామలక్ష్మణుల యుగ్రతేజము లఁజూడ నెదుటనిలిచిరణ మొనర్చుటకారుద్రివకైనను శక్యముగాన టులఁదోఁచుచున్నయది. కానవీరిని మాయోపాయమున జయించవలెను. నేనిఁక గగనభాగమునకేఁగి అదృశ్యుండనై రణ మొనర్చెదఁగాక—

(నిష్క్రమించును.)

రాము—శరాసారము—సోదరా !

లక్ష్మ—ఎవ్వఁడా క్రూరుఁడు (మీఁదుచూచును.)

రాము—ఎవ్వఁడో మేఘచ్ఛన్నుఁడై బాణముల నేయుచుండెను.

(బాణములు మరలవేయును)

లక్ష్మ—ఓరీ ! దురాత్మ యెదుటనిలిచి పోరఁజాలక మబ్బులమాటునకేఁగి కృత్రిమసంగర మొనర్చుచుంటివా ?

విభీ—దేవా ! మేఘనాదుఁడు మీయుగ్రతేజంబులంజూచి యెదుటనిలువఁజాలక మేఘచ్ఛన్నుఁడై యాల మొనర్చుచుండె.

రాము—ఇదియా నీపౌరుషము ? (బాణములను వేయును.)

లక్ష్మ—నీవెందుడాగినను నిన్ను విడచువాఁడనుగాను (బాణముల నేయును.)

వాన—సర్పములు, భయంకరసర్పములు,

రాము—హాలక్ష్మణా !

లక్ష్మ—హా రామా ! . (మూర్ఛపోవుదురు.)

ఇంద్రి—(ప్రవేశించి) నే బ్రయోగించిన నాగాస్త్రమునవలన రామలక్ష్మణులు ససైనికముగ సంతమొందిరి. జనకునికివార్త నెఱిఁగింపఁ బరంబునకేఁగెదఁగాక.

(నిష్క్రమించును.)

[ ప్రవేశము—త్రిజటచేయూఁతఁగొని సీత ]

సీత—హా రామా ! (రామునిపైఁబడును.)

త్రిజ—(తనలో) మేలు, మేలు. శవచిహ్నములేమియు వీరియం దు గాన్పించుటలేదు. వీరు మృతినొందితిరని యెంచి సీతకుంజూ పె మది మరల్పం(బ్ర)యత్నించిన రావణునియూహ నిష్ఫలము.

సీత—అయ్యో! అయ్యో! ఇంకనాకెవరుదిక్కు? హాలోకైకవీ ర! ఇంతదూరమరుదెంచి రణరంగమున నొకరాక్షసాధమునిచే నీ గతినొందితివా? నాథా! నాథా! సౌమిత్రాంగలక్ష్మిని నీవెంటగొని పోయితివా, అయ్యో! లక్ష్మణా! మమ్మెన్నివిధములం గాపాడితివి నా యనా! మీరీగతినొందుదురని కలనైనం దలంపనైతిని.

త్రిజ—అమ్మా! నీవేమియును భీతినొందకుము. ఈపురుషసిం హుల దేహములు తేజోసమన్వితములై యలరారుచున్నవి. నాగాస్త్ర ప్రయోగమువలన మూర్ఛిల్లిరిగాని ప్రమాదమేమియునులేదు. వీరల కపాయము సంభవించినయెడల కమలబాంధవుడు కళాహీనుండై గ తిందప్పడా—గ్రహ తారకాదుల మాకులత వహింపదా—పాతాళ ముఘూర్ణిల్లదా—తల్లి భీతిల్లకుము. రమ్ము రావణుడు దుర్భాగ్యం తినొందె. మనమువచ్చిచాలప్రొద్దైయినది, రమ్ము పోవుదము.

సీత—అమ్మా! నన్నేలనోదార్చెదవు? ఈపాడుదేహము భరిం పంజాల నాథునితో నేనును దివంబునకేగెదను. హారామా! రామా—

త్రిజ—అమ్మా! నిన్నోదార్చుటకనిన మాటలు గావు, నిజము. నిజము. ఏమ్మాటికిని నిజము. నేనెన్నండేని నీతోంగల్లలాడితినా?

సీత—తల్లీ! త్రిజటా! నీవచినది నిజమగుంగాక. నామనోహరుని వాగమృతధారం నపునసారగ్రోలునంతవఱకును నన్నిందుండనిమ్ము!

త్రిజ—అమ్మా! మనమిందుమసలరాదు. నాపై టూలింపుము రమ్ము (చేతినిపట్టుకొని తీసుకొనిపోవును. సీత రామా రామాయును చు) వెడలును)

రాం. మ—(లేచి) లక్ష్మణా లెమ్ము! లక్ష్మణా! లక్ష్మణా! పలు కకుంటివేమి? (తనలో) కుతందేలపలుకుండెను? ప్రాణాపాయము సంభవింపలేదుకదా! (ప్రకాశముగ) సూర్యతనయా! సూర్యతన యా (తనలో) ఇదియేమి! ఎవ్వరునుబలుకరే! లకుగోసైనికులెల్ల

తును మూర్ఛిలిరి, అయ్యో ! ఎంతఘోరమెంతఘోరము ! సోదరునకపాయమువాటిల్లె. ఛీ ! ఇంకనీపాడుజీవనము నాకేల ( ప్రలాపముగా ) సోదరా ! సోదరా. నన్నువిడఁజాలక జననిని, భార్యను, బంధుగులనువీడి, మహారణ్యాంతరములకునరుదెంచి నిద్రాహారవర్జితుఁడవై, నన్ను సంరక్షించుచు, నాకుఁ జేదోడువై, దుర్జయులగు రాక్షసవీరులంజెండి నేఁడాక కుటిలదానవుచేఁ గూలితివా ? హా ! లోకైకవీరా ! నిన్నుఁబాసి నేనెటులఁబ్రదికెదఁగలను. సుగుణాఢ్యుఁడ ! నీవులేని యీలోకమే నాకిన్నులకు పాడుగఁగాన్పించుచున్నది. నిన్నువీడి నేనీజీవములతో నుండఁజాల తమ్ముఁడా ! తమ్ముఁడా !

చ॥ ననువిడలేక ఘోరవిపినమ్ములకుం జనుదెంచి జానకిన్
జననిగ, నన్నుఁదండ్రిగను, స్వాంతమునందు సనెంచి ముఖ్యభో
జనములు మాని సేవలొనరించి [illegible] భుజంగపాశ బం
ధనముసఁజిక్కియున్ననిను దమ్ముఁడ ! యేగతి వీడి సైచెదన్.

( [illegible] )

రామా ! రామా ! [illegible] అసురులను వధించి భూభారమును [illegible] సమానము [illegible]

రాము — ( ఆతురతతో ) [illegible] ! నారదమునీ. చంద్ర [illegible]
మా ! నా ప్రాణ [illegible] !

[illegible]
[illegible]
[illegible]
[illegible] !

( గరుడుఁడువచ్చును [illegible] లేతురు.)

లక్ష్మ — [illegible] ? [illegible] మొందితిని నిలువుము !

[illegible] !!

[illegible] ! [illegible] ),

లక్ష్మ—అన్నా! ఏడీ? దురాత్ముఁడు. రాక్షసాధమా! నీకపటకృత్యము లింక నక్కఱకురాఁజాలవు సత్యసంధున్నుఁడవగుదువేని దూరంబుననిలువుము.

( తెరలో కలకలము. )

వానరులు—(పరుగులిడుచు) రామా! రామా! రామా! కాపాడుము కాపాడుము.

రాము—ఏమది? భీతినొందకుఁడు. భీతినొందకుఁడు.

లక్ష్మ—ఎవ్వఁడో వికారాకారుఁడగు రక్కసుఁ డొకఁడరుదెంచుచుండె.

విభీ—అతఁడే మాయన్నయగు కుంభకర్ణుఁడు వానిఁజూచి కపులిట్లార్చుచుండిరి. అతఁడు మున్ను పరమేష్ఠిఁగూర్చి తపంబొనరింప నాతఁడు ప్రత్యక్షుఁడై కాంక్షితమడిగింపు మన్నపుడు; నిర్దయుఁ గోరఁబోవ సరస్వతి నిద్దురగా మార్చినది; నాటి మొదలు సర్వదా నిదురించుచునే యుండును. నిదురనుండి తనకుఁదా మేలుకొనినదినమున నజేయుఁడు నేఁడు వీనిని బలిమినిఁ బంపుచుండుటఁ జేసి మీచే వధ్యుఁడు,

[ ప్రవేశము—కుంభకర్ణుఁడు. ]

విభీ—అన్నా! సర్వజ్ఞుఁడవగు నీ వెఱుంగనిది లేదు. నీవుఁగూడ సీతనిచ్చి శరణుఁజొచ్చి సుఖింపుము.

కుంభ—చాలుఁజాలు నిఁక నీవు మాటలాడక దూరముగఁ బొమ్ము.

విభీ—రాముని—సకలలోకపూజ్యుని—సర్వపాపవినాశకుని—శరణు వేఁడుట పౌరుషహీనమైన కార్యము గాదు. అన్నా! నామాట లాలింపుము.

కుంభ—అంతయు నే నెఱుఁగుదును, నాకా బిఱికివాని పేరెత్తకుము.

లక్ష్మ—పలుగాకీ! నినాల్క ముక్కముక్కలుగఁ గోసెద వృథాలాపములు మానుము.

కుంభ—ఓరీ! నీ వెవ్వఁడవు?

లక్ష్మ—ఖరదూషణాది నిశాటకోటిఁ గూల్చిన యమ్మహాత్ముని బాణాగ్నికాహుతి సేయఁ బ్రతినఁబూనివచ్చిన్న దశరథరాముని తమ్ముఁడ

సీతాసోదరియగు శూర్పణఖ కర్ణనాశికాచ్ఛేదన మొనర్చిన లక్ష్మణుఁడనను.

కుంభ—అక్కడున్నవా! డింభకా! ముక్కుపచ్చలారని పసి బాలుఁడవగు నీతోరణమొనర్ప నిచ్ఛగింపను. నీసాహసమునకు సంతసించితిని. మీయన్నం జంపి పోయెద నడ్డులెమ్ము.

లక్ష్మ—దనుజాధమా! నిన్ను వధింనుటకు నేఁజాలుదును.

రాము—(లక్ష్మణుని వెనుకకులాగి) లక్ష్మణా వెనుకకరమ్ము. నేవీనికావరమడంచెద.

కుంభ—మహానందము! మహానందము! రమ్ము. రణమిమ్ము.

రాము—ఓయీ! నాతో రణమొనర్ప నేలఁ దత్తరపడుచుంటివి. వృథముగ్గఁడాకిజీవములతోనుండఁజాలవు నీవారిగతిఁ బొందించుకొనుము.

కుంభ—నీచేఁజచ్చుటకు విరాధుఁడనుకొంటివా! ఖరుఁడనుకొంటివా! ఇంద్రారియగు కుంభకర్ణుఁడు.?

రాము—మాటలు పోటులుగావు

కుంభ—మనుజాశనులమగు మేము మనుజులతో వేసగఁబోరవలయునా? హార్యతముః హరిణముతో నాహవమొనర్పవలయునా? శర్పము గప్పతో సంగరమొనర్పవలయునా? ఒక్కమారుగ మిమ్మెల్లర మింగివేసెదను.

లక్ష్మ—అన్నా! జాలమేల వేగవధింపుము.?

రాము—ఓయీ, నామాటలాలించి పురంబునకేఁగుము.

కుంభ—నామాటలాలించి సీతనువిడిచి వెడలుము.

రాము—ఏమి! నీకావరము! దీనినిభరించుకొనుము, (బాణమును విడుచును.)

కుంభ—రామా! నీబలము నెఱిఁగితిని. ఇంతసత్వహీనుఁడవని కలనైనఁ దలంపలేదు.

రాము—దీనితో నీవంతమొందితివి! (బాణమును విడుచును.)

కుంభ—హారామా! రామా! రామా! ధన్యోస్మి ధన్యోస్మి ధన్యోస్మి. (అని పడిపోవుచు లోనికేఁగును.)

విభీ—హా! సోదరా నేనెంతజెప్పినను నాపలుకులాలింపక—

లో కైకపిరా నేడీగతినొందితివా ?

రాము.—విభీషణా ! రణనిహతుఁడగుట నితఁడుత్తమలోక వాసార్హుఁడయ్యె, నీవింక విచారింపకుము.

( తెరదిగును. )

ఇది శ్రీదేవరాతసగోత్రపవిత్ర మంగిప్పూడి భీమశాస్త్రి
తనూభవ శ్రీరామచంద్రశాస్త్రి ప్రణీతంబగు విజయ
రామ నాటకమునందు ద్వితీయాంకము.





# విజయరామము.

## తృతీయాంకము.

### ప్రథమరంగము — రాజమార్గము.

(ప్రవేశము — విద్యుజ్జిహ్వుఁడు.)

విద్యు — (తనలో) ఆకటా ! నిత్యలక్ష్మీనివాసమై — నేత్రానందజనకమై — సకలసుఖావాసమై — త్రిభువనతిలకాయమానంబగు లంకాపట్టణమున కెట్టిదురవస్థ సంభవించినది. మహాపరాక్రమశాలురు — ప్రతిభాసంపన్నులు — ప్రతిపక్షకానన దవానలులు — అక్కటా ! రామశరాస్త్రమున భూమింగలిసిరి. ఇంకనైనఁ దనదురాలోచన మానఁడు — పూర్వక విడువఁడు — ప్రయత్నములు వదలఁడు — దినమణిముందు దివ్వెటివెలుఁగులా ? సింధునాథుని సింహగర్జనము చెంత సెలయేటి చిఱుతచప్పుడులా ? దాశరథుల యమోఘబాణజాల సాన్నిధ్యమున దశకంఠుని కల్లబొల్లి మాయాకలాపమా ? అయ్యో ! మొన్న నేనొనర్చిన మాయాశిరస్సుల ప్రయోజన మేమైననుండెనా? నామాటలు వారికి రుచించునా ! దానవేశ్వరు నాజ్ఞందల ధరించి మాయాసీతను నిర్మించితిని. కాని దాశరథులు దీని నెఱుంగకపోరు, కుంభకర్ణుని గుట్టునెఱింగినవారలకు కృత్రిమజానకి తెఱంగు నెఱుంగుట గొప్పదనమా! హా! లంకాసామ్రాజ్యలక్ష్మీ ! నీ కెట్టిచేటుమూడెను. పన్నీటిచే పరిమళించు రాజమార్గములు పలలదుర్గంధభాజనములయ్యెనా ! మంగళతూర్యారవములు వినుటకు మాఱు అంగనామణుల హాహారవముల వినుచుంటివా ! కైకా ! నీ వేల రాముని కాననముల కంపితివి ? శూర్పణఖా ! నీవేల సీతాసౌందర్యమును వర్ణించితివి.

కాలగతుల దప్పింప కమలజుండైన నశక్యుఁడు అరుగో! ఏవరో వచ్చుచున్నారు. నేనేఁగెద ( తెరలేచును. )

ద్వితీయరంగము—తలపోలము.

[ ప్రవేశము—రామలక్ష్మణహనుమంతులు ]

లక్ష్మ—అన్నా ! ఇంద్రజిత్తు దుస్సాధ్యుఁడు—ఆదిగాక యెదుట నిలువఁడు—మాయావి—

రాము—తమ్ముఁడా ! ఈరాక్షసులు మహాపరాక్రమశాలురు అందును ఇంద్రజిత్ప్రముఖులు తపోలబ్ధవిక్రమవిభవులు.

లక్ష్మ—అయిన వానిఁజయించుటెట్లు ? వానిమాయ తెరుంగ నశక్యములు.

రాము—సత్యముచే ససత్యము జయింపఁబడును. అనుజా ! ఇంద్రజిద్రావణులుగాక లంక నింకనున్న వీరులెవరు ?

[ ప్రవేశము—ఇంద్రజిత్తు, ఒకచేతకత్తియు, నింకొకచేత మాయాసీత శిరోజములను పట్టుకొని ]

ఇంద్ర—రామా ! కలహకారణభూతురాలగు సీతనిదే ఖండించుచున్నాను. మీరింక వైరమును మానిపొండు.

మాయాసీత—హా రామా ! రామా ! రక్షింపుము ! రక్షింపుము..

ఇంద్ర—( మాయాసీతనుఖండించి పరుగిడిపోవును. )

రాము—హాజానకీ ! ( మూర్ఛపోవును. )

లక్ష్మ—ఛీ ముష్కరుడిరక్కసా నిలుము నిలుము. ( అని తెరలోనికేఁగును. )

హను—ఓరోరీ ! స్త్రీహంతా ! నీవు నాచేఁ జచ్చితివి సందియములేదు. నీవెడ కేఁగినను నిన్ను వెన్నాఁడెదను ( కొంతదూర మేఁగి ) అయ్యో ! ఇంకరణశూలసేయువలెను ఏమహాసాధ్వికా అకింవర మిట్టి శ్రమనొందితిమో ! ఆజానకీదేవియే గతించె అయ్యో ! యుద్ధప్ర

భోజనమేమికి ?

రాము—హా జానకీ ! జానకీ ! నరియా ! నీరూపసందర్శన సౌభాగ్యము—తీరినదా ! మనకిరువురకును ఋణశేషము—ఈరాముడింక నెట్లు జీవించును ? అయ్యో ! ఈదీనుని నేమిసేయ నెంచితివి ? ఇంక నెవరింజూచి సంతసించెదను ప్రాణేశ్వరీ ! ప్రాణేశ్వరి ఏదీ నీకమనీయరూపము ? ఈదీనునిపై శీతవెన్నెలఁబోని నీకెర్గంటిచూపులఁ బ్రసరింపఁజేసి, శ్రవణపుటముల వాగమృతమును నింపి రక్షింపవా ? రాజ్యసర్వస్వమును వీడిదా. రుణకాననసీమల వసింపఁబయనమైనతరి, " నాదరిఁజేరి నాథా నన్నును మీవెంటఁగొని పోవరా " అని దీనముగఁబ్రార్థించి, నేనెంతవలదనినను మానక నాదండవిడఁజాలక, నావియోగమును భరింపలేక, మనోహారిణీ ! మనోహారిణీ ! నాతోసగుదెంచి, కంటకసంఛన్నమార్గముల నతిప్రయాసమునదాఁటిపోని వనములను వినుటకేనియు, వినుగఁజెందు వీనుల సహింపరాని సింహవ్యాఘ్రభల్లుకాది ఘాతుకమృగరోదనము లాలించి, భీతిలి, నాకౌఁగిటఁజేరి నీబాహువల్లరుల, నాకంఠమునఁజుట్టియుండ; "హృదయేశ్వరీ! భీతిల్లితివే! " అని నేననుగ "కోదండరాముని నిండుకౌఁగిటనుండు నాకేటిభీతి " యని లేనిధైర్యమును దెచ్చుకొని నాడెందమున కానందము నిడుటలేదా ! జీవితేశ్వరీ ! జీవితేశ్వరి ! క్రూరరాత్రసంచారమున మహారణ్యములఁగాపురముండుటను నీకిప్పుడు భయంకరమైనదని నేనన, నాథా ! రాజ్యకార్యతత్పరులగుటఁ బగలెల్లను, మీమనోహరదివ్యమంగళ విగ్రహ సందర్శన సౌభాగ్యము నాకలవడదను భీతినుంటినిఁగాని, యీకాంతారవాసముసందట్టియిక్కట్టులేక సంతతమును భవత్పాదపద్మయుగళ సేవాశ్రమలభించుట నెంతయో సంతసించుచుంటి" నని నాస్వాంతమునకు సంతోషమానిడుటలేదా ! ప్రేయసీ ! ప్రేయసీ ! ఇంక నాకేల ? నీజీవనము, ఏల నీలోకము, నీవులేని యీరాముఁడు— నీముద్దుమోమును గనఁజాలని యీనిర్భాగ్యుఁడు రాముఁడు—ఈజీవచ్ఛవముగు రాముఁడు— ఈనికృష్టుఁడగు రాముఁడు, నీచెంతఁజేరఁకయే, నీవద

నసరోజము నీక్షింపకయే, నీముద్దారుపలుకుల నాలింపకయే, ఈపా డులోకమున నింకెట్లు జీవింపఁగలఁడు. హృదయేశ్వరి ! నాకనుల యెదుట నొకమృక్కడిరక్కసునిచేఁ జంపఁబడితివా !

[ ప్రవేశము—లక్ష్మణుఁడు. విభీషణుఁడు ]

లక్ష్మ—ఔరా ! వాఁడెంతలో మాయమయ్యెను.

విభీ—దేవా ! రామభద్రా ! అటులవిచారించుట న్యాయమో?

రాము—( విభీషణునిజూచి ) హామిత్రమా ! నాసంసారభూజ ము కంకటివేసులతోఁ గూలఁబడె. నాయునందలతిక యదుగంటఁ బె ల్లగింపఁబడెను.

విభీ—రామభద్రా చింతింపకుము. ఇంద్రజిత్తుచేఁ జంపఁబడినది మాయాసీత.

రాము— ఏమీ ! మాయాసీతయా ! మాయాసీతయా ! ని జమే ? నిజమే?

విభీ—దేవా! మీరిటుల సీతయేమరణించెనని పరితపించుచుండని కుంభిలయాగసంకల్పము నంతరాయము లేకసమాప్తి జేయఁదలంచి వాఁడి ట్లుచేసిపోయెను. అదిపరిసమాప్తియయ్యెనేని వాని నెవ్వరునుజయింపఁ జాలరు, సమాప్తంబుకానియెడల పండ్రెండేండ్లు నిదురమాని యటుకునుసరిలేని మదియు, అదితు దముట్టకమున్నె మనమేఁగి ధ్వంసమొనర్పవలెను. చిరకాలనిద్రాహా రవర్జితుఁడగు లక్ష్మణుఁడుగాని యొరులు వానిఁజయింపఁజాలరుఁగావ నిప్పనికిప్పుడీతనిఁబంపుఁడు.

లక్ష్మ—అగ్రజా ! నాకనుజ్ఞనొసఁగ వేడెద.

రాము—మంగళము లొసఁగూఁడుగాక శీఘ్రముగరమ్ము.

లక్ష్మ—మహాభాగ్యము.

( కొంతమందివానరులతో నిష్క్రమించును.)

తృతీయరంగము—నికుంభిల.

[ ప్రవేశము—ఇంద్రజిత్తు హోమముచేయుచుండగా వానరసమేతుఁడగు లక్ష్మణుఁడు ]

లక్ష్మ—ఓరీ! ముష్కరరక్కసా! శత్రువులను సాధించుటకు సత్వసంపదయో—శస్త్రాస్త్రపాండిత్యమో యక్కరకువచ్చును. కాని మాయోపాయములుపయోగింతురా? మాయాసీత సంహారమున మమ్మువంచింపనెంచిన నీప్రయత్నము నిష్ఫలమైనదే! ఓరీ! రాక్షసా! లెమ్ము రణమిమ్ము స్వర్గమునుఁజూరగోరుము. ఓరీ! పందా! వ్యర్థప్రలాపి! భండనమునకు దండిమగడనని కండకావరమునఁ గండకూతలఁగూసిననిన్ను చెండెద—ఖండించెద—వధియించెద—లెమ్ము పోటుఁబంటువేనిమమ్ము మారొడ్డనుము—నిరాయుధునిపై— విరథునిపై—వెన్నిచ్చిపారువానిపై— రాఘవుల బాణములేఁగవు,

వాస—(చీకాకుపడుచుచు) ఓరీ: సమరభీమా! నీవీరాలాపములేడనుంచితివి? నీపౌరుషము భస్మమైనదా? నీవీరత్వము వెలిమిడింగలసెనా?

ఇంద్ర—(తనలో) ఇంకనూరకొనఁదగదు కానిమ్ము నాసత్వసంపదచే వీరలజయింపఁగలను. (కోపమునలేచి)

గీ॥ కండకొవ్వున కను గానకుండ మీరు
వచ్చినారిచ్చటకు వేగఁ జచ్చుకొఱకు
హరివసించెడి గుహఁజొచ్చు హరిణులగతి
కాలసర్పము దరిజేరు కప్పలట్లు.

వాస—సెహబాస్. మాప్రయత్నము కొనసాగినది. (అని పరుగులిడుదురు.)

లక్ష్మ—నిలుము. నిలుఁడు, నిలుఁడు, నేఁడుఁవీఁడు నాచేవధ్యుఁడు—భీతినొందకుఁడు—వెన్నిచ్చిపారకుఁడు.

ఇంద్ర—అర్భకా! నీవీరాలాపముల కెంతయు సంతసించితిని నన్ను నీవెఱుంగవా, నన్నుఁదాకి బ్రతుకుటకల్ల—

* చ॥ సమరెదఁగాలమృత్యువును నామమడంగఁగఁబట్టి కాళ్ళచే
జమరెదఁబాడబానలము ఖండలభైరవు రూపుమాపెదన్
సమయఁగఁజేసెదన్ విబుధ సంఘము నెల్ల నవక్రవిక్రమ
క్రమమున భద్రకాళిఁ గడకాలనఁగట్టెద నొక్కవ్రేల్మిడిన్.

---

* ఇది భాస్కరునిది

దిక్కరులతుండములఁబట్టి దిద్దిరఁదిప్పి యొక్కటొక్కట ముక్కముక్కలుగనొక్కి విడచెదను—సత్యసంపద స్పష్టమగునటుల చరణద్వయంబున సప్తసాగరములజంబాలయుతము గావించెద—భుజపరాక్రమమునఁ భూమ్యంతరిక్షముల ఘోరకొల్పునటుల దాళమానముల తడతడవాయింతును.

[ ప్రవేశము—విభీషణసుగ్రీవహనుమంతులతో రాముఁడు, ]

సుగ్రీ—లక్ష్మణార్యా ! త్వరపడుఁడు. త్వరపడుఁడు.

ఇంద్ర—( విభీషణునిఁజూచి ) ఓరీరాజద్రోహి ! విభీషణా ! కులద్రోహివగు నీవు నాదరిఁజేరకుము. పినతండ్రివయ్యు నీ మనుఁద్యజించి నన్ను వధింప మానవాధముల నంపితివిగాని వలలలో [illegible] నగు నేనేఁ ? స్వహీనులగు రాఘవులేద ?

[ ప్రవేశము—కొందరు రాక్షసులు. ]

రాక్ష—ఓరీ బలహీనులారా ! రండు రణమిందు.

రామ—లక్ష్మణా ! వీని నాశనివధింపుము. మేము వీరిలోఁ బోరెదము ( అని శరప్రయోగముచేయుచు ) రక్కసులారా ! నాప్పక్క రణమేల చెడిపోగరు. వచ్చినమార్గమునను సరింపుఁడు. సుఖింపుఁడు.

రాక్ష—నిన్ను తెమొందించి— కపులఖండించి— వచ్చినమార్గముననుసరించెదము.

రామ—( బాణములనేయుచు కొందరు రాక్షసులతో లోని కేఁగును )

సుగ్రీ—నేటితో మీమాయాయుక్తసుసంపూర్ణము గావించెదను రండు ( అని రాక్షసులఁ గొట్టుచు వారితో లోనికేఁగును. )

రాక్ష—ఓహో ! ఇలా ! నీవీరాలాపములకు వెన్నిచ్చి పారసంతటివంద లు డన్నా డు లేఁడు, సమరవిముఖతనొందక సత్వముఁ జూపుము.

ఇంద్ర—లక్ష్మణా ! యీవృథాప్రయాసము నీకేల ? ఏడకేనిబోయి సుఖింపుము. నాగాస్త్రప్రభావము నాఁడేమరచితివా యేమి ? ఇంతలో నీకెంత ప్రాంతికలిగె ? బాలకా చెపుము.

లక్ష్మ—ఛీ ! జ్ఞానలవదుర్విదగ్ధా ! కర్మభంజాలుఁడా ! పెక్కు మాటలాడిన నీజిహ్వనొక్క శరంబునఁజీల్చెద. లక్ష్మణధనుర్ముక్తమ స్త్రబాణానలతప్తేంద్రజిత్పలలఖండభక్షణాపేక్ష నంతరిక్షమునం దిరి మ్మరు కాకోలూకోగ్రగృధ్రంబుల నవలోకింపుము—నీ వెడబిరము ల నగుదువనిదుము.

ఇంద్ర—అధమాధమా ! మనుజమాంసభక్షణాయాత పక్షిసం ఘములని నీ వెఱుంగవా ? నన్నుఁ జాకుటకు ప్రళయకాలభైరవునికై న శక్యమా ! అంతయేల ! నీ వెఱుగవా ! నాగాస్త్రప్రభావమును—

లక్ష్మ—ఆ॥వె॥ ఎదుటనిలిచి పోర నించుకేనియు శక్తి
లేక గగనమునకుఁ బ్రాకి ముచ్చు
వగిదిశరము లేయు పందనువీరుఁడు ;
బలుఁడు ; ధీరుఁడంచుఁ బలుకనగునె. ?

ఇంద్ర—గీ॥ ఆకొనినసింగమును జేరు హరిణిపోలె
ప్రజ్వలాగ్నిఁ బడు జీర్ణ పర్ణముగతి
బన్నగాంతకు మార్కొను పణివిధమున
వచ్చినాడవు నాతోడఁ బవరమునకు.

బాలకా ! అసమానుఁడవగు నీతో నాలమొనర్పరాదు. వెడలుము.

లక్ష్మ—ఆత్మశ్లాఘపరాయణా ? అసురాధమా ! నిజము. ప్రతాపవంతులు—ప్రతిపక్షయోధులు బాలకులవలె, పందలవలె, పసికూనలవలె నీకుఁ గాన్పింతురు. నీకట్టి కార్యములు జేయుట నీచముగఁ గోచరించును. గహనాంతరమున నిస్సహాయత నున్న నొక్క యబల నుబట్టి తెచ్చుటమాత్రము ఘనకార్యము. మహాఘనకార్యము, కొనియాడదగినకార్యము. కుటిలా ! కుటిలా ! సిగ్గులేదా ?

ఇంద్ర—(అర్ధోక్తిలో) ఓరీ హీనపరాక్రమా ! ముల్లోకముల నొక్కపెట్టున యల్లకల్లోల మొనర్చిన మేఘనాదుని—ఇంద్రజిత్తుని—లోకైకవీరుని—వైరికాననదవానలు నెవ్వనిగాఁ జూచుచుంటివి. ఈభయంకరాస్త్రము నిదే మరల్చుకొనుము. గడగడవడకితివా ! గ్రక్కున మ్రింగును. తడబడతివా ? తటాలున గొట్టును. తెవరతివా

యుదరము నందిడుకొనును. కదలితివా కాల్చివిడుచున్ (అని బాణము వేయును )

లక్ష్మ.—( తనలో ) ఈభయంకరాస్త్రప్రభావము భయదమై— మహాగ్నిమై— తీక్ష్ణమైయున్నది. ( ప్రకాశముగా ) ఓరీరక్కసా! నాచేవిడువబడిన యీరౌద్రాస్త్రము దానినిఖండించి నిన్నంత మొందించును. (అని బాణము వేయును. )

ఇంద్ర— (తనలో) లక్ష్మణునిబాణతీవ్రము నేడు భరింపనశక్యముగానున్నది. కానున్నది కాకపోదు (ప్రకాశముగా) లక్ష్మణా! చెడకుము. నామాటలాలించి సుఖంబుండుము. నీప్రాణముల నా బాణములపాలు సేయకుము. లంకనువీడిపొమ్ము.

లక్ష్మ—ఓరి వ్యర్థప్రలాపి నీబంటుతనము తేటతెల్లముగ విశదపడినది. వరుగిడిపోవం బ్రయత్నించుచున్నావు.. కాలుకదులనీయను.

ఇంద్ర—చెడెదవని చెప్పినమాటలు చెవులనిడక వందా! నన్నే పీంచుచుంటివా ? అనుభవనారింపుకొనుము ( అని బాణములు పుంఖానుపుంఖముగ వేయును )

లక్ష్మ—( తనలో ) దుర్జయుఁడగు వీనిఁజయించుటెట్లు ?— రామా యేమిచేయుమనియెదవు ? సరియే ?

[ ప్రవేశము—శ్రీరాముఁడును, సుగ్రీవుఁడును ]

గీ॥ జానకీపతి సన్మార్గ చరితుఁడేని
దేవిభూపుత్రి సాధు స్వభావయేని
వేల్పులకునెల్ల నీయది వేడ్కయేని
ఇంద్రజిచ్ఛిర్షమును దుంచునీశరంబు.

( బాణమును వేయును )

ఇంద్ర—హాతండ్రీ ( పడిపోవును. )

సుగ్రీ—మారుతీ! వీనికళేబరమును రక్కసులకుఁ జిక్కకుండ వటుల భద్రముచేయుము.చిక్కినచో మరలఁజీవింపఁజేసెదరేమో ?

హను—అగునది మనకు జయకరము.

రాము—(మహానందమునఁ గౌఁగలించుకొని) సౌమిత్రీ! నీవు చిరకాలనిద్రాహారవర్జితుఁడవై యింద్రజిత్తును వధించుటఁజేసి, లోకములన్నియు కడుంగడు సంతసించుచుండెను.

లక్ష్మ—దేవా! అది తమప్రభావమే, నేనునిమిత్తమాత్రుఁడను.

[ ప్రవేశము— సులోచన. ]

సులో— ఆర్తత్రాణ పరాయణా! శ్రీరామచంద్రా? నేనిఁక దిక్కులేనిదాననైతిని. నన్నెవరురక్షింతురు. నాభారమునెవరు భరింతురు లోకులు నన్నుఁగని విధవరాయని వ్రేలెత్తిచూపుచుండ నీజీవనము నాకేల? నేనీవైధవ్యమును భరింపఁజాలను నేనగ్నిఁజొచ్చినామనోహరునిఁగలుసుకొనియెదఁగాన నానాధునిదేహము నాకొసఁగి నాకష్టములు గట్టెక్కింపుఁడు.

లక్ష్మ—నీపతి మృతకళేబరము నీకిచ్చినచో మరల జీవింపఁజేసెదవని సందియమందుచుంటిమి.

సులో— నేననృతమాడను [illegible] సాధ్వీశక్తి నశించుఁగాక.

సుగ్రీ—నేను నీభర్త యుత్తమాంగము నొసంగెదను నీవుపతివ్రతవగుదువేని దానిచే మాటలాడఁజేయుము పిదప దానితో నీవనుగమనింపవచ్చును.

రాము—సులోచనా వనచరాధిపుఁడు జెప్పినట్లొనర్పుము.

సులో—రామాజ్ఞ.

రాము—ఆంజనేయా! యింద్రజిత్తుని శిరస్సు గొనితెమ్ము.

హను—దేవరయాజ్ఞ (వెడలి శిరస్సుగొనివచ్చును.)

సులో—హాజీవితేశ్వరా! (మూర్ఛిల్లును)

రాము—అనుజా చూచితివే! స్త్రీమెంత భయంకరమైనదో

సులో—హానాథా! తమయుత్తమాంగమున కెంతదుస్థితిపట్టినది సకలమణిగణ నికరప్రభాసీరాజితంబగు తమశిరస్సు నేడిట్లు రక్తసిక్తమైయుండెనా! అయ్యో! మనోనాయకా! నన్నుఁగనుగొనవేమి—ఊపాపుష్పసంకాశంబగు యధరంబున లేతనవ్వులయు నన్నుంబలుక

తింపవేమి? ఇట్లు నన్నొంటిఁజేసి రణరంగమున నిహతులగుదురని కల లనైన నెఱుంగనే! కటా!! ఎంతఘోరమౌ ఘోరము!!! దుర్భరము. గుణవిహీనయోగము నెట్లు భరించెదను. మనపరిణయకాలమున మాజనకుం డు సమరమున విజయము గలుగుటకు మీకొసంగినమణిని నాకడనుం చికొనకయే—నాకుం దెలుపకయే—నేఁడు రణమున కఱుదెంచి, యీపాదులోకమును బరిత్యజించితిరా! మిముఁ బాసి నేనుఁ నిజాల. మీతోఁజెప్పఁబడి సుఖింపనలయు నన్నను వీరు నన్ను విశ్వసింపకుంటిరి. నేనేమిసేయఁగలను సర్వకాలము మీ పాదసేవఁదక్క యన్యమెఱుంగనేని—కల్మషరహితనగుదునేని మీ వాగమృతధారలు నన్నుఁ గావఁ బ్రార్థించుచున్నదానను.

ఇంద్రజిత్తునిశిరస్సు—దేవీ! నీవిట్లు విలపించెదవు. ఏమహాత్ముఁడు ప్రీతితో నీకు నన్నిచ్చి యుద్వాహ మొనర్చెనో—ఏలోకైక పూజ్యుఁడు మనక్షేమముకొఱకు మణిప్రదాన మొనర్చెనో—యేసుగుణఖని సర్వదా మనకుశలము నరయుచుండెనో—అట్టి మీ తండ్రి యగు శేషుఁడే లక్ష్మణుఁడై యవతరించి నన్నంతమొందించె. నేనిట్లు స్వర్గమున కేగుచున్నాఁడ. నీవిక వంతనొందవలదు.

లక్ష్మ—హా తనయా సులోచనా! (కౌఁగలించుకొనును.)

సులో—హా! జనకా!

లక్ష్మ—అమ్మా! యీలక్ష్మణుఁడు నీజనకుఁడుగాఁడు. మహాశత్రుఁడు. నాకంటెఁ గ్రూరుఁడింకొకఁడీలోకమున లేఁడు. నిండుగర్భమునమున్న గోవ్రులఁగోయు కఠినహృదయుఁడగు కటికవాఁడైనను అల్లునిఁ గారవించునుగాని యిటులనగ్గొనర్చునే? ఓఁ తృష్ణా! యెంత ఘోరకార్యమొనర్చితివి? లోకమునందీనింద నెట్లు బాపుకొందును, రామా! తారకనామా! ఇంకనే నీజీవములతో నుండజాల నాకడ సాతివమనస్కారమును గైకొనుము. చేసిన దోసములఁ సైరింపుము.

(నమస్కరించును)

రాము—దారాపుత్రులు ఋణస్థులని నీవెఱుంగవా? జీవితా నాశమున్నదా? నీకీభ్రాంతియేల జనించెను. ఆత్మహత్యను మీఱిన

పాపమింకొకటికలదా (హనుమంతుని వంకఁదిరిగి) మారుతీ! ఈసులోచన యగ్నిం బ్రవేశించుఁగాన నీసమీపమునందొక చితిం బేర్చుము.

హను—దేవాజ్ఞ (చితిని బేర్చును.)

సులో—వందనములు.

రామ }
లక్ష్మ } అమ్మా! సాటిలేనికీర్తి నొందుము.

సులో—(చితివద్దఁజేరి) ఓపావకా! జ్ఞానాంకురప్రభృతి నేటి వఱకు నేనొనర్చిన పాపములం బాపి, శుచియను నీనామమును సార్థకతనొందించుకొనుము. (ప్రదక్షిణమొనర్చి

గీ॥ పడతినగు నేనొనర్చిన పాపములను
నాశ మొనరించి దయతోడ నన్ను నేలి
మీఁదజన్మమునను గూడ మేఘనాదు
భర్తఁ గాఁజేసి కావుమో పావకుండ
(అగ్నిం బ్రవేశించును.)

రామ }
లక్ష్మ } హా సులోచనా!

(తెరదిగును)

గద్య

ఇది శ్రీదేవరాతసగోత్రపవిత్ర మంగిపూడి భీమశాస్త్రి తనూభవ శ్రీరామచంద్రశాస్త్రి ప్రణీతంబగు విజయరామ నాటకమునందు తృతీయాంకము.







# * వి జ య రా మ ము. *

## చతుర్థాంకము—ప్రథమరంగము.

[ ప్రవేశము—కోపముతో లక్ష్మణుఁడు. ]

లక్ష్మ—పరుగిడకుము ! పరుగిడకుము ! నిలుము ! నిలుము ! విలయకాలభీముఁడవదెంచినను నిను విడుచువాఁడనుగాను. నిలుము ! నిలుము ! వీరాధివీరుఁడనని విఱ్ఱవీఁగితివే! నిరుపమానుఁడనని నిక్కి నిక్కి నీల్గితివే ! సమరభీరూ ! చాలు ! చాలు ! నీప్రతాపము. మాయలచేతనా మమ్ము వంచింపనెంచితివి ?

[ ప్రవేశము—విభీషణుఁడు. ]

విభీ—ఆర్యా సౌమిత్రీ ! యక్షరాక్షస, గరుడ, గంధర్వ, సిద్ధసాధ్యులకైన నసాధ్యులగు వీరు, ప్రాణభీతిని వెన్నిచ్చిపాఱుచున్న పందను వెన్నాడుటన్యాయమే ? ఇంద్రజిన్మరణ వార్తాశ్రవణమాత్రమున దండతాడిత భుజగంబు చందంబున మహోగ్రహోదగ్రుఁడై రాక్షసేశ్వరుఁడు రణరంగమున కరుదెంచు నప్పటుల నదే భేరీధ్వానము వినవచ్చుచున్నది. ఆలకింపుము. అవలన నాలము కడుభయానకముగ రాత్రించరవృక్షచరులకుఁ జరుగుచున్నయది. రాక్షసులు పరుగిడుచున్నారు. వానరుల్ప్రవేశించుచున్నారు. తెగినశిరములు—పడిన పలలఖండములు—కూలిన యోధులు—విరిగినరథములు— అతిదారుణముగఁ గాన్పించుచున్నవి. కాన మనమీవలననేఁగి యాతనిని మార్కొందముగంము.

(తెరలో)

ఉ॥ దృప్తినిశాచరుణాని శరత్రుతదత్త రక్షణంబు వాని సహో
ద్భితుడగు వాని, వేడుకొని చెంతను జేరెడు వాని, చాపహీ
నత మునుజాచువాని కపినాయకులార! వధింపబోకుడీ
నతము గనుండు దుర్గతులు సంగరధర్మము దప్పవారికిన్.

లక్ష్మ—(దిక్కులు పరికించి) ఆర్య విభీషణా! పూజ్యులగు అ
న్నగారదే వచ్చుచున్నారు.

[ప్రవేశము—రాముడు దృప్తినిశాయను పద్యమును జదువుచు].

లక్ష్మ—విభీ—మహాత్మునకు నమస్కారము.

శ్రీరా—చిరంజీవులుగుడు. లక్ష్మణా యిటమీరేమి యాలోచించు చున్నారు.

లక్ష్మ—సంక్రాంతుడు బవరమునకరుదెంచుటకు జేసి మేము వానిని బోలంత నెదుర్కొననెంచి యుంటిమి. ఇంతలో మీరరుదెంచిరి.

శ్రీరా—లక్ష్మణా నేడేటికో డెంద మాందోళన మొందుచున్నది. కుడికన్నదురుచున్నది. దుర్నిమిత్తములు పొడగట్టుచున్నవి.

లక్ష్మ—అన్నా రామభద్రా! శత్రువీర ధనుర్ముక్త శాతశరీము ఖపాటిత దేహులగ్రె, వైరిమారణోపాయ చింతాక్రాంతులరగు మీ డెందమాందోళనమొందుటకు సందియమేమి?

[ప్రవేశము—హనుమంతుడు.]

హను—శ్రీరామచంద్రులకు వందనములు.

రాము—ఆయుష్మంతుడవుగమ్ము. మతిమంతా హనుమంతా! సుగ్రీవాదులెక్కడ?

హను—అకడ దనుజపతులతో పెనగుచున్నారు. రావణుడరుదెంచుచున్నాడు. అది సూచియే నేనిటకువచ్చితిని. ఆదేశము ఘ్యాపము.

[ ప్రవేశము—రావణుఁడు క్రిందిపద్యమునుచదువుచు ]

శా॥ దిక్కూలేభములన్ వధింతుఁదృటిలో దిక్చక్రమల్లాడగా
వక్కల్ జేసెద శైలరాజముల శుంభచ్ఛక్తి దీపింపగాఁ
గ్రక్కింతున్ గ్రహతారకా కులము లోకంబుల్లిలింపంగ వే
జిక్కుల్ బెట్టెద సర్వనాథులకు జేజే తెల్లభీతిల్లఁగా,

ఓరోరీ మానవాధములారా ? సింహకేసరములఁబట్టి చెలఁగులాటలా! ఊరకొనినకొలఁది నుద్రేకించుచుండిరే ? ఓరీ కుల ద్రోహీ ! విభీషణా ! నీచా ! మానవాధములకు మారహాస్యముల నెతింగించి జీవించుచుంటివా ? ఇట్టి తుచ్ఛజీవనముకంటె మరణమే మేలని తలంపక పోయితివా ? నేఁడు నాచేవధ్యుఁడవు. నికుంభిల యాగ ధ్వంసమునర్చిన నిన్ను ధ్వంసముసేయక విడుతునా ! ఏల వాకలమ ...గుఁజొచ్చెదవు: హీనపరాక్రములగు వీరా నిన్ను రక్షింతురు. తొలుతనిన్ను — విడవవారిని.

శ్రీరా— ఓయీ వ్యర్థప్రలాపములేటికి ?

విభీ—అన్నా ! ధర్మమునకు జీవములనర్పింప నంసిద్ధుఁడను.

లక్ష్మ—( విభీషణుని వెనుకకులాగి ) అన్నా! విభీషణా ! సీతా ...డగు నీ ...ణుఁడు దైవికమున నాతుంగాన్నించె ...నివధించి ...తో ...వెనుక కుండుము.

రాము—... ! మేముండి నిన్నాలము కంపుట యధర్మము నీవు వెనుక కుండుము.

రావ—... ! చూచితివా ! నాబాణములెల్ల ... చున్నవో ! ...—

లక్ష్మ—... రాయణా ! పలనీబెదరింపుమాటలు. పోటు లిపగుమ వేసి ...ర్పుము.

రావ—... ! ... లెమ్ము ! కులద్రోహి—రాజద్రోహి యగు విభీషణు... చెద.

లక్ష్మణ॥ తె॥ ... క్రాకింతయు లేక

వానిఁబంపుమనుచుఁ బలికెదు పందవు
భండనమున కేల వచ్చినావు.

రావ—దాశరథుల జీవములు తనువులనున్నంతకాలము విలయ కాలరుద్రుఁడైనను విభీషణునిఁ జేరఁజాలఁడు,

విభీ—రామభద్రా ! రావణునితో రణముసేయ ననుజ్ఞఁగోరు చున్నాఁడ.

శ్రీరా—వానితో నాలముసేయుటకు మేముచాలమే !

రావ—గీ॥ నాకలోకేశుఁడైనను సన్నుఁదాకి
భండనంబున విజయమ్ము వడయలేఁడు
చవటమానిసులగు మీరు చావకుండ
జీవములతోడ నెట్టులఁ బోవఁగలరు.

లక్ష్మ—గీ॥ వాయువశమునఁదూలెడి ఫలములట్లు
మాశరాహతిఁ దూలవే నీశిరములు
వాగ్వివాదంబు విడనాడి భండనంబు
సలుపుమిప్పుడు నీదు దోశ్శక్తిఁజూతు.

రావ—ఓరీజ్ఞానహీనా ! నీకంటె నావిభీషణుఁడే మహాశత్రుఁ డు వానిఁదోలి వధించెదననిన నీ మాటలమాత్రమున నింతవట్టు పేఁగుచుంటివి గాని ప్రచండదీధితుల వెదఁజల్లుచుండు నామార్గణములు నీమేన వ్రాలి దేవతలమ్ముతమునఁ గ్రోలినట్లు నీరక్తపాన మొనర్పవా నీ చా ! పేలఁజత్తరపడియెదవు

విభీ—ఆర్యా ! మీరు వెనుకనున్నారు. అన్నా ఇదిగో సంసి ద్ధుఁడను.

రావ—( శక్తినిఁడీసి ) ఓరీ ! కులకాంతారకుఠారా ! ఈశక్తిచే నీవంత మొందితివి.

లక్ష్మ—మిత్రద్రోహీ ! నీవు వెనకకు రమ్ము.

రావ—అన్నా ? నీవు తప్పించుకొంటివా. యీశక్తి పరిభవము నా కుంగవు. అప్రతిహతశక్తి— ... ప్రాణాపహరణ చణశక్తి— మహాశక్తి— ... — ... — పోటాగవా.

ఉ॥ శంకరఫాలలోచన ప్రచండహుతాశన కీలికావళిన్
జంకకఁ బట్టవచ్చు ఫణినాథనిశాత కరాళదంష్ట్రికన్
గొంకకఁ దీయవచ్చు హరి ఘోరసుదర్శన ధారనాఁగి ని
శ్శంకతనుండవచ్చు మనశక్యమె యీపెను శక్తి పైకొనన్.

(అని శక్తిఁ వైచెను.)

లక్ష్మ— హా రామా! (యని మూర్ఛిల్లును.)

రాము— హా తమ్ముఁడా? సౌమిత్రీ! యని లక్ష్మణుని పయిఁబడి) తమ్ముఁడా? స్మృతిఁ దప్పితివా? (రావణుని గాంచి) ఓరీ? లోక కంటకా! దశకంఠా! రణరంగమున రామశరదగ్ధుఁడవై కాందిశీకుఁడవు కాక నిలిచితివా. సంయమినీ పురవాసుల సహవాసము సత్వరమున బొందఁగలవు (అని బాణము లనేయును.)

రావ— ఏమి? రామబాణప్రహారతీక్షణము! దుర్భరము దుర్భరము. (అని పారిపోవును.)

రామ— పోయెనా? సీ సత్వసంపద. (అని లక్ష్మణుని యొద్దకు వచ్చి) హా! తమ్ముఁడా లక్ష్మణా! ఇంచుకేనియు స్మృతి కలిఁగెనా? (అని చెంతకేఁగి పరికించి) అయ్యో! ఇంకెక్కడి స్మృతి— ఇంకెక్కడి తమ్ముఁడు— ఇంకెక్కడి లోకము— ఇంకెక్కడి యానందము— హా సోదరా! హా సోదరా!! ఈ సోదరమరణజనితశోకదవానలము పైన్నాలముకొనుచున్నది— తాకుచున్నది— దహించుచున్నది— అయ్యో! అయ్యో!! అనుజా! లక్ష్మణా! ఇంక నే నెవ్వరిభుజముపైఁ జేతినిడి చాపమును మోపి సంధించెదను. నీ దండఁ బసి నే నెట్లుండఁగలను. పొంగిపొరలివచ్చు విచారసాగరతరంగములు నన్ను ముంచుచున్నవి. నీయెడల నే నేమి యపరాధము చేసితిని. నన్నుం బాసిపోవ నీకు న్యాయమా? నన్ను నిడువంజాలక ఘోరకాననములకు నాతో నరుదెంచితివే! నేఁడేల విడిచితి? లక్ష్మణా! తల్లి సుమిత్రాదేవి కేమి చెప్పమని యెదవు? అయ్యో! నేఁ డయోధ్యానగరమంత యెంత శోకించుచుండునో? కారణమరయఁజాలక వారెంత పరితపించుచుండెనో? నీవు నాతో నరుదెంచునపుడు నన్నుఁ జేరి కన్నుల నీరు నించి గద్గదస్వరమున నాయనా!

నీతమ్ముఁడు నిన్నువిడఁజాలక నీతోవచ్చుచుండెనుసుమా! జాగ్రత్తసుమా! యని పలికిన పలుకులిప్పుడు శాతశిలీముఖములై నాహృదయపుటభేదన మొనర్చుచుండెను, ఆమెమోము నేనెటులఁ జూడఁగలను. అయ్యో! నేనెంతనిర్భాగ్యుఁడను. ముద్దుతమ్ముఁడా నీమధురాలాపములు—నీభీషణాలాపములు—మఱినావీనులఁబడవుకదా, సౌమిత్రీ! చిరకాలనిద్రాపహారవర్జితుఁడవగు నీవు నేఁడిట్లు పెద్దనిద్దురం జెందితివా? అయ్యో! నేనిఁక జీవనముల నెట్లు చిక్కఁబట్టఁగలను? కటకటా! భరింపజాల! భరింపజాల!! ఓపరమేశ్వరా! నాతమ్ముఁడు క్షత్రియవంశాలంకారుఁడు. అహింసాతత్పరుఁడు, వర్ణాశ్రమధర్మప్రవర్తకుఁడు దేవబ్రాహ్మణభక్తుఁడు, ఇట్టివానికిట్టిపాటు రాఁజెల్లునే? లోకమునందలి మహాశోకములకెల్ల దావలముగ నన్ను సృజించితివా? హా! విధీ! ఈనికృష్టజీవనము నాకేలఁ గల్పించితివి? చతుర్దశవర్ష దారుణారణ్య వాసక్లేశమును సహించనైతిని—భార్యావియోగానల దందహ్యమాన మానసుఁడనై యెటులనో జీవములఁజిక్కఁబట్టియుంటిని. పిట్టపిడుగువ నిట్టిఘోరము— మహాఘోరము—తలఁచినహృదయము వ్రక్కలగు ఘోరము—మఱపురాని ఘోరము—రాఁజెల్లునే? ఇఁక నేప్రాణములతో నుండఁజాల. నుండజాల. తమ్ముఁడా! లక్ష్మణా! నాదక్షిణభుజంబవే! నాబహిఃప్రాణమవే! నన్నుఁబాసి పోవనగునే? మనమిరువురు సోదరులమును కద సంతసమునవస్తి కడకొక్కఁడనైతినే! నీచర్యలెట్లు మఱువఁగలను నిన్నుఁబాసి నే నెట్లు జీవింపఁగలను,

సీ॥ కాటుకఁ జేసిన తరుణంబునందును
 [illegible]పుగాపడిన కాలమందు
[illegible]ంభునివిల్ ద్రుంచు పను[illegible]ంబునందును
 భృగురాముఁ [illegible]ంచు వేళయందు
[illegible]డసాలకెడదెంచు నవసరమందును
 [illegible]రవిరాధునిఁ గూల్చుతఱిని

వాలినొక్కమ్మునఁ గూలనేసినవాఁడు
కుంభకర్ణునిఁబడఁ గొట్టునపుడు
గీ॥ నాకుఁ జేదోడు వైనేఁడు నన్నువీడి
యుగ్రరణమున నీవిట్లు లొంగియుండ
నిన్ను విడనాడి యేరీతి నెగడువాఁడ
నేమి సేయుదు నింక నే నెటులమనుదు.

సుషే.—రామభద్రా! ఈతని మోము పరిపూర్ణ చంద్రబింబము నవహసించుచున్నది. నేత్రములు నల్లగలువలవలె ప్రకాశించుచున్నవి. ఈమహానుభావుని కపాయము సంభవింపలేదు. ఇదిమూర్ఛగాని వేరొండుగాదు. ద్రోణపర్వతమునఁగల సంజీవిఁదెచ్చిన నీతఁడు క్షేమంబుననుండును. సూర్యుఁడుదయించుటకు పూర్వము దానిం దేవలయు నిప్పునిప్పావనిదక్క యున్యులొనర్పఁజాలరు.

హను.—దేవా! శీఘ్రముగ నేఁగి దానిం దెచ్చెద మీరువంత నొందకుఁడు

రాము.—నీవు మాపాలిటి దైవంబవు. నీసహాయమున నేక దాయిం తవటికలు దెంచితిమి. నాయనా! పోయెదవుగాని శీఘ్రముగా సూర్యోదయమునకు మున్నురావేని సంజీవిని దెచ్చియు నిష్ఫలం బే సుమీ.

హను.—శీఘ్రముగాఁబోయివచ్చెద.

రాము.—విజయసిద్ధియగుఁగాక.

(హనుమంతుఁడు నిష్క్రమించును.)

(తెరదిగును.)

ద్వితీయరంగము—వనమునందలికొలను

[ప్రవేశము—మునివేషధారియగు కాలనేమి]

కాల.—పుత్రులు, మిత్రులు, మంత్రులు, మొదలగువారెల్లరు ను రామబాణానలంబునఁ బడి భస్మమైరి. ఇంక నైనను జావకినిచ్చి

జీవించు యోచన లేదు. ఈమాట నేఁజెప్పినంతనే నాపైనలిగి నన్నుఁ జంపనుంకించె. నాపలుకులు వానికేల రుచించును ? పైత్యదోషోదయమునఁ బరుసనైన జిహ్వకుఁ బంచదారయునుఁ జేదుగాఁదోచును. దుష్పథవర్తి నెవ్వరును బాగుసేయఁజాలరు. ఇంక నాగతి యేమి ? మహాపరాక్రమశాలియగు మారుతిని నేనాగిరించువాఁడను ? కల్లకల్ల మాయాకురంగమై యేఁగిన నాతండ్రి మారీచునిగతినే నేనుమాయామునినై పొందెదను. సందియములేదు. అయిననుఁగొంత వఱకుఁ బ్రయత్నించుట మంచిది. ఈవనము సకలపుష్పఫలభరితమై యలరారుచున్నది. ( గగనమునుఁజూచి ) ఆఁ ! చాలప్రొద్దైనది. మారుతి వచ్చువేళయైనది. ఇంకఁ జాగ్రత్తగ నుండవలెను. నాతో వచ్చినవారు కూడ సమర్థులే. ఓరీ ! లంబకర్ణా ఓరీ ! ధూమ్రవర్ణా ! వికృతముఖా ! మీమీ పాలకములు బూర్తియైనవా ? అయిన శీఘ్రముగ రండు.

[ ప్రవేశము—మునివేషముతో లంబకర్ణుఁడు
ధూమ్రవర్ణుఁడు—వికృతముఖుఁడు ]

లంబ—మా వేషములమరియున్నవా

కాల—ఓ ! ప్రశస్తముగానున్నవి. లంబకర్ణా ! నీవొంటికాలున నిల్చియుండుము. ధూమ్రవర్ణా ! నీవు తలక్రిందుగానుండుము. వికృతముఖా ! నీవు నావెంటనుండి జపము చేయుచుండుము. హనుమంతునిఁజూచి బెదరకుఁడు. నేను "ఓం" అనినతోడనే మీరు పారిపొండు.

[ ప్రవేశము—హనుమంతుఁడు ]

హను—( తనలో ) ఈమనోహరమగు వనమున మానవుఁడునుఁ గాన్పించుటలేదే. గీన జేసి ద్రోణపర్వతమార్గమునుఁ దప్పితినా ? యని శంకయంకురించుచున్నది. కనుఁగొనెదమన్న నిఁకెవ్వరును గాన్పింపరు. దాహమొకటి నన్ను బాధించుచుండె. జలాశయమైనఁ గాన్పించిన మేలగును, ఆహా ! యెంతకష్టము. ( నలుదిక్కులఁజూచి ) ఆహా ! నాయదృష్టము, ప్రత్యక్షధూర్జటులవలె నిందెవరో మహానుభావులు తపముచేయుచున్నారు. అచటకేఁగి దప్పిదీర్చుకొనియె

వగాళ. (కాలనేమిని వమీాపించి) దేవా! వందనములు. దప్పిచే నొ ప్పిఁజెందుచున్న నాకిందెద్దైన నొకజలాశయముఁజూపి రక్షింపుఁడు.

కాల—వత్సా మారుతీ! నీయుదంతమంతయు దివ్యదృష్టివలన మేమెఱిఁగితిమి, నీవేమియును భీతిలకుము. ఈకమండలోదకముఁ దాగ్రిపుము. ఈమధురఫలముల భక్షింపుము. ఈరేయినిందు సుఖం బుండుము. లక్ష్మణునకు మూర్ఛమాన్పఁగల దివ్యౌషధము లెన్ని యో మాకడఁగలవు. రామకార్యము నెరవేర్చుట మావిధి. నీవింక శ్రి మనొందనక్కరలేదు.

హను—ఋషిచంద్రమా! సంజీవిందేవలయుననియె మాకా మాజ్ఞకాన నన్వంబెచ్చగింప. నీకమండలమునందలి జలమునాకుఁజాల దు గాన నీప్రాంతమునందెద్దైన సలిలాశయమున్నయెడల నాకుం దెలుపుడు.

కాల—వత్సా! ద్రోణాద్రికినీవీరేయిఁబోవఁజాలవు. నామాట లాలించి నావనమున సంజీవికంటె నెక్కుడు ప్రభావముఁగల నోష ధులున్నవి. వాటింగైకొని నీచేగుము.

హను—ఋషికులతిలకా! ముందు నాకొక తటాకముఁ జూపుము.

కాల—(తనలో) వీనినామొసలిగల సరోవరమున కంపితినేని వీనినది భక్షించును. నాకోరిక ఫలించును. (ప్రకాశముగా) మతి మంతా! హనుమంతా! ఆత్రోవసందొక జలాశయమున్నది. అం దుస్నానమాచరించి జలముఁద్రావి సేదదీర్చుకొనుము.

హను—మహాప్రసాదము. (అని కొలనులోదిగి కాలుసేతులఁగడ ల్చుచు) ఏమి! యీమొసలిసాహసము? కాలితోఁదన్నును. కొల నులోనుండి ధాన్యమాలిని బయటికివచ్చును.)

హను—(చిచ్చువడును) (కాలనేమిమెలఁగువారు పోవుదురు)

ధాన్య—(నమస్కరించి) ఓమహానుభావా! సమీారనందనా! మీాపవిత్రచరణారవిందసంస్పర్శమున విగతశాపనైతిని

హను—మగువా? నీవెవ్వరిదానవు? ఈభయంకరగ్రాహరూపము నేటికిఁ బొందితివి?

కాల—నేను గంధర్వకాంతను ధాన్యమాలినియను పేరుఁగలదానను. ఇంతకుమున్నొకఁడు నేనొనర్చిన నృత్యంబునకెంతయు సంతసించి యొకవిమానమును బారితోషికముగ నొసంగె నేనావిమానంబు నెక్కి జగంబులనెల్లఁ దిరిమ్మరుచు, నీసరోవరమునుచూచి జలకేళి కుతూహలాయత్తచిత్తనై విమానంబుడిగ్గి, జలంబులనుండుతఱిఁ దపోధనుండగు శాండిల్యుఁడరుదెంచి " బాలా నేమకుశర చలితమానసుఁడనైతి, నన్నుఁగౌఁగిటఁజేర్చి రక్షింపుమని " వచించె, నేనందులకియ్యకొనక త్వాదృశు లిట్టినీచకృత్యము సేయఁదగదంటిని

హను—తరువాత ! తరువాత.

ధాన్య—నామాటలు పాటింపకఁ దనయభీష్టము నెరవేర్పకఁ దప్పదని నిర్బంధించెను. నేనప్పుడంతరాకుండు బెత్తంగించి యొప్పకోలువడసి గంధమాదనపర్వతమున కేఁగితిని.

హను—తరువాత ?

ధాన్య—తరువాత నాభూదరంబునందొక లతాగృహంబునఁ గూరుచుండి కరంబున వీణియంధరించి గానమొనర్చుచున్నంత లంకాధినాథుండగు రావణుఁడరుదెంచి నేనెంతవలదనినను మానక నన్నుఁబట్ట—

హను—శ్రీరామ శ్రీరామ

ధాన్య—సద్యోగర్భంబున నతికాయుండను పుత్రుఁడొకఁ డుద్భవించె. రావణుఁడాబాలకునిఁ గైకొని పురంబునకేఁగెను,

హను—తరువాత తరువాత ;

ధాన్య—తరువాత మునిపాలికేఁగి కరంబులుమోడ్చి "ఏనాయభీష్టమును నెరవేర్చుకొనుఁడని పలికితిని " నన్నాతఁడుచూచి కోపమునొంది నీవునన్ను మోసగించితివిగాన మొసలివై యుండుమని శపించె,

హను—రామరామ

ధాన్య—అశనిసంకాశంబులగు నావాక్యమ్ములాలించి యొడలు వడఁక గద్గదస్వరమున పలుతెఱంగులఁ బ్రార్థింప నాతఁడు దయఁగని

కామకార్యార్థియై వచ్చిన హనుమంతునివలన విగతశాపవయ్యెదవని వచించె, మీరాకీసరిలాశయమును జూపినవాఁడు రావణప్రేరితుఁడై ఋషివేషమున మిమ్ము వంచింపవచ్చిన కాలనేమి. మిమ్ము మ్రింగెదనను భ్రాంతి నిటకు మిమ్మనిపె. వాని వేగవధింపుఁడు. ద్రోణపర్వతమున కిదియె మార్గము. అదుగో నాయాజ్ఞకు విమానము నరుదెంచె. నేనేఁగెద. సెలవొసంగుఁడు. దయచూచుచుండుఁడు. (నమస్కరించును)

హను — శుభంబులొనఁగూడుఁగాక.

ధాన్య — మహాప్రసాదము (నిష్క్రమించును)

హను — (కోపముతో) ఓరీ! దానవాధమా! నీమాయయిం నాకడ నక్కఱకువచ్చుననుకొంటివా? నేఁడు నీవేమాయమగుదువు. (లోనికేఁగి కాలనేమిఁజుట్టుపట్టుకొని ప్రవేశించును)

కాల — పవనతనయా! ఫలమూలములు భక్షించి కాంతారములఁ గాలము గడుపుచుండు మాబోటి తాపసుల బాధింపఁదగునా?

హను — మీబోటితాపసుల కిట్టి పరిచర్యసేయుటయే నాకాచారము,

కాల — ఓరీ! నాతపోబలంబెఱుఁగక యిట్టు సేయుచుంటివి, శపించెదనుసుమా?

హను — ముక్కడిరక్కసా! నీమాయలింక చాలింపుము, దీనితో నీవేమాయమగుదువు. (గుద్దును)

కాల — (తనలో) వీనికి నాయుదంత మెట్టులనో తెలిసినది (ప్రకాశముగా) మర్కటాధమా! ఇంక నీవు బ్రతుకవు (గుద్దును)

హను — ఇదిగో నిన్నంతమొందించితిని, (గుద్దును)

కాల — హా! హా! హా! (పడిపోవును) (తెరదిగును)

తృతీయరంగము — యుద్ధభూమి.

[ ప్రవేశము — సుగ్రీవాదులుచుట్టునుఁగూరుచుండి యుండ గాలక్ష్మణుని శిరమును తొడపైనిడుకొని రాముఁడు ]

రాము — సోదరా! సోదరా! ఆకర్ణాంతవిశాల నేత్రముల నన్నొకసారికనుము. నామాట జవదాటనివాఁడవే? భ్రాతృవాక్య పరిపాలకుఁడవే. నాయనా! యొక్కసారికనువిచ్చి చూడుము. మా

రతిరాకుండనే! అదుగో అదిక్కునుండి మహాతేజము వెలువడు చున్నదే! ఏమైయుండును? ఏమననేల? అదుగో కువలయద్రోహి. మాపాలిటిమహామృత్యువు. భానుడు. తననహస్రకిరణములను మెల్ల మెల్లవెళ్లడించుచు నంధకారబంధురంబగు లోకమును తేజోవంత ముగాఁ జేయుచున్నాఁడు. మాకుమహాపకార మొనర్చుచున్నాఁ డు. (సుగ్రీవునివంకఁదిరిగి) మిత్రమా! వానరాధిపా! అదుగో మాకులకర్తయగు భానుఁడు మాకపరాధముసేయనెంచి వచ్చుచుం డె. లోకమున నంధకారము మాయమగుచున్నది. నాతమ్మునిజీవితా శనశించుచున్నది. నాయనా! నీసహాయమువనే నేనింతవఱకు మన గలిగితి. నిర్భాగ్యుఁడనగు నావలన నీవు నిజపరివారమును గోలుపడి కడుంగడుశ్రమనొందితివి! మందభాగ్యునెవ్వరు చక్కఁజేయఁగలరు. నాయాననివింక వదలుకొనుము. నన్నువిడజాలక వెంటనంటిన త మ్మునివిడిచి నేమనజాల. మిగిలినసేనలఁగూడి కిష్కింధకునీవేఁగి సు ఖంపుము. నన్నుమఱచిపొమ్ము. ఈకులద్రోహియగు భాస్కరుని రూ పుమాపి నేజీవములఁ ద్యజించువాఁడ. ఓరీ కులద్రోహీ! జ్ఞాన శూన్యా! భాస్కరా! (లేచి బాణమును సంధించి) నావంశమును వారుగడాయని ప్రేమ యేనియు లేక—నాతమ్మునిమూర్ఛఁగనక— సంజీవిఁదేనేఁగిన మారుతిరాకముస్న—దానవపక్షపాతివై—తత్ క్రమునవచ్చుచుంటివా?

గీ॥ భువనకంటకులగు దానవులను జేరి
లోకబాంధవుఁడను కీర్తి రూపుమాపి
కువలయద్రోహివై వచ్చు కులవినాశ!
భాస్కరా చూడు శ్రీరామబాణమహిమ.

(అని బాణమును వేయఁబోవును.)

(తెరలో జయము జయము, శ్రీరామభద్రునకు)

సుగ్రీ— అదుగోఁడు రామభద్ర! ఆ మారుతియోషధులం వె చ్చుచున్నట్లున్నది. ఇదితత్తేజమై యుండనోపు.

(ప్రవేశము—సంజీవిపర్వతమును చే బూని హనుమంతుఁడు)

హను — రామభద్రా ! మీకుశుభమగుఁగాక. ఓషధులకొఱకుస్వామి
ఏకుండఁట నిప్పర్వతమునే తెచ్చితిని. ఇందులకు నన్ను మన్నింపుఁడు.

రాము — ( విల్లువిడిచి ) ఎంతఘోరము జరిగియుండును ? ప్రా
జ్ఞులగు వారలు తొందరతగదందురిందులకే ?

హను — సుషేణా! ఓషధులఁదీసి లక్ష్మణస్వామిమూర్ఛనుమాన్పుము.

సుషే — ( ఓషధులఁదీసి ) ఓమహౌషధులారా ! మీప్రభావ
మున మాలక్ష్మణస్వామిని సత్వరమ్మున మేలుకొలుపుఁడు. ( అని వ
క్షస్థలమున నోషధులనిడును )

లక్ష్మ — ( లేచి కోపమున ) ఓరోరీ ! రావణా ! నిలునిలు.

గీ॥ సాధ్వసావాల సంవర్త సమయభాస్వ
దళిక లోచన లోచనా నలసహస్ర
భీకరకలంబనిచయ దర్వీకరములఁ
గొందునీప్రాణవాయువు లెందుఁజనిన.

రాము — హాతమ్ముఁడా ! లక్ష్మణా (కౌఁగలించుకొని) నేనెంత
ధన్యుఁడను !

గీ॥ అబ్ధిమునిఁగిన చక్కెర యబ్బినటుల
నష్టబడినట్టి రాజ్యంబు వచ్చినటుల
బురదఁగలిసిన పన్నీరు దొరికినటుల
భీతి రాత్రిహతిఁబడి లభించినావు.

(హనుమంతుని చేయిఁబట్టుకొని ) పవనతనయా ! ఈమహా
నందమునకు కారణభూతుఁడవు నీవేకదా !

సీ॥ తొలుదొల్త సుగ్రీవు తోడమమ్మెలఁగూర్చి
మించినచెలిమి గావించినావు
శతయోజనాయత జలనిధిలంఘించి
సీతాకుశలవార్తఁ జెప్పినావు
సహచరావళితోడ శరధిబంధించి
దితిసుతుపీటికిఁ దెచ్చినావు
వలినముల్ద్రెదలించు నాగేంద్రమునుత్రాతె

కూర్చిరదైతేయులఁ దోలినావు!
గీ॥ రావణునిశక్తిచే భూమి వ్రాలియున్న
నాసహోదరునకు ద్రోణనగము వేగఁ
దెచ్చి [illegible] బ్రాణంబు లిచ్చినాఁడ
వయ్య! నీ [illegible] మాఱుసేయు!

హను—మహానుభావా! మీపాదసేవకు దగుట నావిధి కృత్యమును నెరవేర్చుకొంటిని కాని విశేషమేమియును లేదు ఇదియు మీ కరుణయే!

రాము—[illegible]! [illegible] ప్రత్యుపకార [illegible] మెంచుచుము.

హను—రామచంద్రా! (పాదములతో నమస్కరించుచు.)

లక్ష్మ—మిత్రుడా! ప్రభువా! [illegible] ఆ[illegible] రాత్ముఁడు!

విభీ—మీరిట [illegible] యుండుటవలననే నిర్విఘ్నముగ పాతాళ [illegible] పటిసయూపిరియద్యోనేని వానినవ్యయను జము [illegible] ములకంగదాదులనంపి, యం తఃపురకాంతలఁబ్రో [illegible] కనిపితిరేని కాంతలగౌరవమును గాపాడుటకు హనో [illegible] మార్గము [illegible] నాయను సేయు వచ్చును. వేగముగ నంగదాదులనంపుఁడు.

లక్ష్మ—చిరంజీవి! అంగదహనుమంతా! నీవు పరివారసహితుఁడవై యేఁగి రావణుపహారోత్సవమును విన్నవింపుము,

అంగ—మహాభాగ్యము—మహాప్రసాదము. ఓ నలనీలాదులారా! మీలోకొందరు నాతోరండు,


వాన—మహాభాగ్యము

సుగ్రీ—దేవా! మనమందు విశ్రమింతమురండు.

(అందరునునిష్క్రమింతురు)    (తెరదిగును.)

గద్య

ఇది శ్రీదేవరాతసగోత్రపవిత్ర ముంగిపూడి భీమశాస్త్రి
తనూభవ శ్రీరామచంద్రశాస్త్రి ప్రణీతంబగు విజయ
రామ నాటకమునందు చతుర్థాంకము.



# విజయరామము.

## పంచమాంకము

### ప్రథమరంగము—హోమప్రదేశము.

[ ప్రవేశము—రావణుడు హోమముసేయుచుండగా మందోదరి కొప్పునట్టి అంగదుండు వానితో మరికొందరు వానరులు ]

మందో—హా నాథా! నాథా! ఈ దీనురాలి నొక్కసారి తిలకింపుడు. సకలలోక జేగీయమాన పరాక్రమశాలురగు మీకుం గూర్చు భార్యనై—లోకస్తుత్యుండగు మయునకుం బుత్రినై—తుదకొక్క బక్క వానరునిచే పరిభవింపంబడితినే! కటా, నాపుత్రుడు మేఘనాథుడు సజీవుడై యుండెనేని నాకిట్టి యిక్కట్టు రానిచ్చునే? చేచేతులవానిని రామబాణానలంబున కాహుతిమొనర్చి నీవిపుడు సన్యాసివైయుంటివా? ఇంతనిర్దయులగునా? అయ్యో!

చ॥ ఎవరును నేనిక న్ధరణిజయని కాంతను దెచ్చుటేమి గా
రవమని నిన్ను దెప్పక రిపు రాక్షసయోధుల నెల్లదోలినన్
జవమున దెచ్చె నీ సతిని నిశాచరనాయక నీకు జూపనీ
ప్లవగుడు నీ దౌష్ట్య మెఱుంగదో యనదేవరల్చుచున్.

అంగ—చ॥ సుజనవిరోధి గావున విదారణసంగరమందు రాక్షసా
ళిని మును దగ్రబాహుబలశాలిగ నొనరించి నీదు భా
ర్యనిదె కనుంగొనుమని భవాంతిక విఘ్నము దెచ్చితిన్ యశ
మ్మును బలుపంగ గిలాండవృత్తిను క్రీడసేయుచు దీని జూచెదన్.

అంగ—పెద్దబిడ్డయు నిక గలవేని—బలముగల వాడవగుదువే

రా—నీభార్యను శుద్ధాంతమున రక్షించుకొనుము. కానిచో నీకుమారుఁడు గుపరాభవమింకో కవేపాటియింతికైనను తెలుగడనకొనుము. సీతా! నీపౌరుషమేమైనది? నీబలమేమైనది? నీపరాక్రమములేమైనవి? నే నెంతచెప్పినను వినకపోతివైకతికేన బంటుతనమేమైనది?

మందో—నాథా! ఇంతకాతరహృదయుఁడవైతివేమి? శత్రువులనోడించుటకు శరీరబలమును, శరపాండిత్యమును గావలెనుగాని; మాయలును, మంత్రములును దక్కఁగలుగునా? అయినను మేఘనాధునితోడనే యీవిజయంతమొందె.

అంగ—అంతివటకేల మాతండ్రి కట్టివిడచెఁగాని నేఁగట్టకవిడువను. బలముగలవాఁడవగుదువేని నన్నెదుర్కొనుము! రాముఁడేమిచేయఁగలఁడను గర్వంబున సీతం దెచ్చితివి. పుత్రమిత్రాదుల రామబాణాగ్నికిం ధనములుగ నొసంగితివి. ఇంతపౌరుషహీనుఁడవని కలనైనఁదలఁపనైతి. హోమములెన్నిఁటిఁ జేసినను రాముని జయింపజాలవు. గాన నిప్పుడైన నామాటలు పాటింపుము.

గీ॥ రామసాన్నిధ్యమందు నీదుణకుశలతఁ
గొంతవరకీవు జూపించి కువలయేశ
బాణవహ్నిని బడివేఁగ భస్మమగుము
గాకజానకి నర్పించి కాళ్ళఁబడుము.

రావ—(లేచి) ఛీ! మర్కటాధమా! ఏమిరానీకండకావరము.

గీ॥ హరిణమొక్కటి చెలరేఁగి హరివసించు
గుహను జొచ్చిన భంగిని కూళలార
వచ్చినారిచ్చటకు వేఁగఁ జచ్చుకొఱకు
నింక మిమ్ముల రక్షింప నెవఁడుగలఁడు.

అంగ—బాగుబాగు! మేము సఫలమనోరథులమైతిమి. నీవుశ్రీరామునిచేఁజచ్చుట ధ్రువము. (వానరులు పోవుదురు)

రావ—ఛీ! పిఱికిబీరా! నేనొకమాటచెప్పగానుండఁగా బూతులుగూసి యుద్ధమునకు సిద్ధముగా వేగ మీ పిక్కబలము నూపితివా? పోమ్మా (మందోదరి వెడలిపోవును)

ఉ॥ చిలుకలకొల్కి! నీవిటుల జింతిలనేటికి వేగనేగియా
ఖలులగు రామలక్ష్మణులఁ గాలునిమ్రోలికిఁ బారఁద్రోలి కో
తులనిలరానీ సంతసముతో భవిజాతకరమ్ము వట్టి దో
ర్బలమున నాకసాటిగల వారలు లేరనఁ గీర్తిఁ గాంచెదన్.

మందో—ప్రాణేశ్వరా! నామాటలాలించరుగదా? రాముఁడు మనుష్యమాత్రుఁడుగాఁడు. వానితో పోరొనర్చుటకు నిటలాక్షుఁడైనను వెఱచును. మీరాతనితో రణమొనర్పఁజాలరు. సీతనిచ్చి యాతని పాదపద్మములపైఁబడి శరణువేఁడి జీవములవడసి యందేనిజని సుఖింతము రండు.

రావ—జీవితేశ్వరీ! రావణనామశ్రవణమాత్రమున లోకములెల్లఁ దల్లడిల్లును. దిగ్విజయము నాచరించి ప్రతిలేనివాఁడను ప్రతీతి నొందిన నేను ఒక పేదమానిసిం బ్రార్థించి బ్రతికియుండుటకంటె మరణమేయుత్తమము. మరియొకమాట—

గీ॥ రామచంద్రుని సంగర రంగమందు
గూల్చితినయేని జానకిఁ గూడియుందు
నటుఁగాకుండ విపరీత మయ్యె నేని
ముక్తికాంతా ముఖాబ్జంబు ముద్దుగొందు.

మందో—ప్రాణేశ్వరా! నామొరాలింపుము.

గీ॥ దశరథాత్మజు రణమునఁ దాకినీవు
జీవములతోఁడ వచ్చుట చెల్లదిఁకను
పుడమితనయను రాముని పొందుఁ జేర్చి
తప్పుమన్నింపుడని వేగ జెప్పుకొనుము.

రావ—మనోహారిణీ! నీవెంత జెప్పినను రాముని శరణుగోరను. సీతనీయను. రాముని జయించితినా? సీతఁ గూడి సుఖించెదను. లేదేని—

మందో—అయ్యయో నాథా! నన్నిట్లు దుఃఖజలధి నేల ద్రోసెదవు? రాముఁడు సామాన్యమాత్రుఁడుగాఁడు. రాక్షసాంతకుఁడు

సీ॥ వేదాపహారియౌ వీరసోమకుద్రుంచి
బ్రహ్మకు వేదముల్ బట్టియిచ్చె

తిరిగొండభారంబు తనమూపునవహించి
సుధనొసంగెను వేడ్క సురలకెల్ల
ఖలహిరణ్యాక్షునిఁ గాలునిశడకంపి
భూభాగమింతయుఁ బొందుపఱచె
కనకకశ్యపుఁగూల్పఁ గడతేర్చిభక్తుఁడౌ
ప్రహ్లాదుఁ కడగండ్లు బాయఁజేసె
బలిచక్రవర్తిని పాతాళముసకంపి
వేయికన్నులవేల్పు వెరపుమాన్పె
పరశుచేరాజుల శిరముల దునుమాడి
యిలవేల్పులకు నిల నెలమినొసగె
గీ॥ నిన్నవధియించి సురలకు నెమ్మిఁగూర్ప
దుఃఖసాగరమున నన్ను దోసివేయ
దశరథావని నాథుని తనయునిగను
పద్మనాభుఁడు పుడమిపై ప్రభవమొందె.

ఇట్లుద్భవించి శైశవముననె తాటకాది నిశాటకోటులంగూల్చె; శివధనుర్భంగ మొనర్చె; నిన్నుజెరఁగొన్న కార్తవీర్యార్జును భుజముల దున్మాడిన పరశురాముని భంగమొనర్చెఁ; నిన్ను చతుస్సముద్రముల ముంచిన వానినొక్కమ్మునఁ గూలనేసె; ఇంక నేనేమిదెల్పఁగలను. సంధిజేసుకొనవనియెడల ముప్పుదప్పదు.

రావ—ప్రేయసి !

చ॥ తనయులమిత్రులన్ బుధులఁ దమ్ములవీరుల మంత్రివర్గమున్
జనుఁడనిచావఁబంపి యిఁక జన్యముసేయగ భీతినొంది నే
జనపతివేడి చాపలతర సౌఖ్యములేగతి నొందువాఁడ నీ
దినమున రాముఁగూల్చుటయొ ద్రెళ్ళుటయో గునినమ్ముకొమ్మరో!

మందో—రాముని నిర్జింతువనుట కల్ల. నన్నైనంజాడుము. నీమరణానంతమున నాగతియేమగును? నీలోఁజిచ్చునఁబడి యరుదెంతుననిననుమాజనకుఁడొసంగిన వరంబునఁ జావురాఁజాలదు, నాకొఱకైనజానకినొసంగుము.

రావ — దేవీ ! నీవింతవఱకుం జెప్పితివి కాన సారహస్యముఁ జెప్ప కదప్పినది కాదు. నేనొక్క పరమార్థమునుం జెప్పెద

ఉ॥ పలుకులు వేయునేల విను వారిజనాభుఁడు రాముఁడౌటయుం
గలుములఁబోఁటి భూమిసుతఁగాఁ బ్రభవించుట నాకు వానిచేఁ
గలుగు వధప్రకారమును గంజదళేక్షణ యేనెఱుంగుదున్
దెలిసియె ముక్తినొందుటకుఁ దెచ్చితి సీతను లోకపావనిన్.

జీవికి సతీసుతాదులు పాశప్రాయులు. వీరిచేఁ గట్టఁబడిన పురుషు డెన్నటికిని మోక్షప్రాప్తుఁడు గానేరఁడు. నేటితో నిటునా, నాకును బుణలేశము దీరినది. ఇఁక నీగతి నీవు జూచుకొనుము. నాగతి నవ్వాఁడే చూచుకొంటిని నేఁడు నాకు రామునిచే మరణము ధ్రువము.

మండో — హా ! దైవమా ! ఎంత ఘోరమెంత ఘోరము.

( మూర్ఛపోవును )

తెరదిగును,

ద్వితీయరంగము — యుద్ధభూమి.

[ ప్రవేశము. రామాదులు ]

లక్ష్మ — ఇంకను మాటుచుండనేల ?
రామ — యోధించుచున్నాఁడె, [illegible]
అంగ — [illegible]
విభీ — అదె, [illegible] వినవచ్చుచున్నది.
[ ప్రవేశము [illegible] "ఎవ్వాని" అను పద్యము చదువుచు]
సీ॥ ఎవ్వాని [illegible] నీరేడులోకంబు
[illegible]
ఎవ్వాని[illegible]
[illegible] నా
ఎవ్వాని[illegible] సేవ
[illegible] నొందుచుండ్రొ

ప్రీతావునకోడి యెల్లమునీశ్వరుల్
మాధవధ్యానంబు మానుకొంద్రొ
గీ॥ అట్టిరావణుతో రణమాచరింప
సాహసించెడు వారలీ జగతిఁగలరె ?
కొఱవిచేఁ గాని తలఁగోకి కొనఁగఁదలఁచి
వచ్చినారిచ్చటకు మీరు వత్సలార.

లక్ష్మ — ఏమిరా నీపొగరు ?

సీ॥ కూఁకటివేణితోఁ గుఱులుగూడకమున్న
తాటక నేసిన మేటిమగఁడు
కదుపశక్యముగాని కాలకంఠుని చాప
మును వేగద్రుంచిన ఘనబలుండు
ప్రథితవిక్రముఁడైన భార్గవరాముని
యోడించి విలుగొన్న యోధవరుఁడు
ఖరదూషణాది భీకరనిశాచరులఁజో
కార్పఁగల్గిన మహాప్రావచణుండు
గీ॥ ఘోరనీకూర్మి తమ్ముని కుంభకర్ణు
ఘోరరణరంగమున లీలఁ గూల్చినట్టి
యినకులాగ్రణి నిన్నుఁజంప నిందునుండె
కారులఱవక వెఱవక పోపమింక.

రాము — రాక్షసేశ్వరా ! నీముఖశోభంజూచినతోడనే ముల్లోకముల నేలఁజాలు వాఁడవని తెలియుచున్నది. నీవంటివానికిట్టి పరనారీలోలత తగనికార్యము. సృష్టికారకుఁడగు బ్రహ్మకుఁ బౌత్రుఁడవు. అతిపవిత్రుఁడవు సకలకళాపరిపూర్ణపండితుఁడవు.

లక్ష్మ — అగ్రజా ! ఈనీచునిట్టుల స్తుతించెదవు ?

రావ — రణమొనర్పఁజాలక.

రాము — గీ॥ బ్రాహ్మణుఁడవౌట నినుఁగంపఁ బాపమగుట
నింతనఱికేను తెలిపితి నింకనైన

సీతతో మాకు రాజ్యంబు జేర్చి వేగ
భార్యఁతోఁగూడ నడవుల బ్రతుకఁబొమ్ము.

రావ — ఏమిరా నీదారుణాలాపములు ?

గీ॥ బాలకుఁడవౌట నినుజంప బాపనుచు
నింతవఱకేను సైచితి నింకనైన
జానకిని నాకు విడనాడి చావకుండ
నడవులందున వసియింప నరుగుమీవు

రాము — రావణా నామాటలాలింపుము, నిష్కారముగఁ జెడకుము. తాటకాదులగతియు, తమ్మునిరీతియు, కొడుకుచందమ్మును యోచించుకొనుము.

రావ — ఏమి ! రామా.

సీ॥ అబలయగు తాటక ననుజుతోడనుగూడి
చీల్చినంతనె నీవు జెట్టివగుదె ?
చివికిమూలవడిన శివునికార్ముకమును
విఱచినంతనె నీవు వీరుఁడగుదె ?
భూపతులను గొట్టి చాపంబు వీడిన
బడుగుబాపనిఁదోల బలుఁడవగుదె ?
చెట్టుమాటునడాఁగి గుట్టుగా వాలిని
యుర్విఁద్రోసినమాత్రి యోధవగుదె ?

గీ॥ ఒడలెఱుంగని నిద్దురనూఁగు కుంభ
కర్ణుఁగూల్చిన మాత్రాన ఘనుడవగుదె ?
ఇంక నీరీతిమాటల నెగటనైనఁ
జెప్పుకొనకుము మఱికొంత సిగ్గుచేటు.

రాము — లంకేశా ! నీజీవముల నేల నిష్కారణము పోఁగొట్టుకొనియెదవు. బ్రతికియుండినయెడల సిద్ధసౌఖ్యములనైనఁ బొందగలవు. మించినదానికి విచారించినఁ బ్రయోజనము లేదు. ఇప్పటికైనను తెలివినొంది సుఖింపుము.

రావ— మనుజాశనులమగు మమ్ము నీవు వధించుటయా! లోకైకవీరుఁడనగు నేను నిన్ను శరణువొచ్చుటయా! ఎంతవిపరీతము!! పోరొనర్పఁజాలక బొంగడఁజొచ్చినవాఁడవు నీవెట్టివీరుఁడవు. ఇంకనీవీ పరిసంగముఁ జాలింపుము,

లక్ష్మ— రాక్షసాధమా! మహీసుతయొంటినుండఁ జోరుఁడవై యామెం దెచ్చితివి కాని మాలోనొక్కరికేని నాఁడుగాన్పించితివేని చోరుఁడవో వీరుఁడవో లోకమెఱిఁగియేయుండెడిని.

రావ— ఓహో! వాలినేయుచుండుయు చోరత్వమా? వీరత్వమా? వీరపురుషోచిత వ్యాపారము మీయందేమున్నది. యోధాగ్రేసరులొనర్పు మహాద్భుతకార్యము లేమొనర్చితిరి.? కాఱుఁగూతలు కరవాలములగునా?

లక్ష్మ— నిజము! నిజము! కాఱుఁగూఁతలు కరవాలములుకావు. తుచ్ఛజీవనము స్వచ్ఛజీవనము కాదు. మీరొనర్చెడు ఘనకార్యములను మేమొనర్పఁగలమా?

సీ॥ మరియాదతప్పినాఁడి పరిహాసమొనరించి
నందిచేశాపమ్ము నొందఁగలమె?
కార్తవీర్యార్జును కారాగృహంబున
బంధమ్ములను మేము పడయఁగలమె?
వాలితోకను జిక్కి వార్ధులలోఁగ్రుంగి
సిగ్గునఁ బురికేఁగి చేరఁగలమె?
కడువేడ్కఁ బోర్కేఁగి కడకేఁగుచుండిన
కోడివలెఁ బలిమిని గూడఁగలమె?
ఆ॥వె॥ వెల్లవిడిచియున్న వెలఁదుల జిహ్వాంగ
కడలిమునిశిరమ్ము వెడలఁగలమె?
అటవినొంటియున్న యబలాశిరోమణిన్
బట్టితెచ్చిపురిని బెట్టఁగలమె?

రావ— ఓరీ! నరవ్యాఘ్రులారా! సవనీతమ్ముఁడు రాజ్యమునపహరింపనడవులనిడుములఁబడుచుండు మీరా మమ్ముధిక్షేపించెడువారు.

కం॥ వెనువెంట మర్కటంబులఁ
గొనితిరిగెదు బిచ్చగాఁడ గోముననీరాఁరల్
దను జేంద్రుఁడ నగునాతో
ననిసేయఁగ వచ్చినార లహాహా! యిటకున్.

లక్ష్మ — ఆ॥ వె॥ బిచ్చగానివగకొ తెచ్చెనటవినుండి
కాకయున్న నేఁడు కానఁబడవు
ఒక్కకోఁతివచ్చి యూరునంతయుఁగాల్చె
మర్కటముల బలము మఱచినావొ. ?

రాము — ఓదాసవనాథా! నామాటలు పాటింపుము. బ్రహ్మతేజసమన్వితుండవగు నిన్నుఁజంప నామనంబంగీకరింప కున్నయది. సీతతోలంకనిచ్చి మొందైననతిఁగి సుఖంపుము.

రావ — ఓసంగర ధీరా యేటికీప్రార్థనావాచకములు. నన్ను నీవంతమొందించెదవా ? ఏయస్త్రమునఁ జెప్పుము. జెప్పుము ?

సీ॥ ఇంద్రాస్త్రమున నన్ను నిలఁగూల్తునంటివా
పాకారినాయింటి పాశికావు
ఆగ్నేయశరమున నడగింతునంటివా ?
అగ్నినాకర్మల నడఁగియుండె
వరుణాస్త్రముచేతఁ బడగూల్తునంటివా ?
వరుణుండునాచేత భంగపడియె
బ్రహ్మాస్త్రమున వేగ భంజింతునంటివా ?
తెమ్ము [illegible] కామవామండు
గీ॥ అధిక విఖ్యాతినొందిన యస్త్రచయము
[illegible] యుండ నింక నీవు
[illegible] ట్లు మా[illegible] గలవునన్ను
[illegible] గదలిపొమ్ము.

లక్ష్మ — ఓ[illegible]!
సీ॥ [illegible]
[illegible]

క్రూరదైతేయుల రూపుమాపఁగ నెంచి
కడుభీషణమ్ముగఁ గ్రాలు నెద్ది
మాయావియగు దుష్ట మారీచుఁ బ్రాణముల్
హరియించి సత్కీర్తి నలరె నెద్ది !
సాధ్వీమణుల మాన సంబులభీతినిఁ
బోకార్పఁ బ్రతినఁ బూనె నెద్ది ?
గీ॥ సంగరంబున నీవారిఁ జంపె నెద్ది ?
అట్టి శ్రీరామ బాణమె యసుర నిన్ను
గూల్పనిఁక రాఁబోఁ గూతలు గూయకుండ
బలముఁగలదేని నిలువుము పవరమందు.

రావ—తులువా ! ఎన్నఁడో జరిగిన యుద్ధంతముల నేలమాటిమాటికిని మాకడ మొదలు పాఠ మొనర్చుచుందువు. శక్తిఁగలదేని యీ భయంకరాస్త్రమున్ను వారింపుకొనుము. (బాణమునువిడుచును.)

లక్ష్మ—ఇదే దానిని ఖండించితిని. ( బాణమువిడుచును. )

రాము—సోదరా ! నీవు వెనుకకురమ్ము. ( వెనుకకులాగి ) ఓయీ ! నీవీశరాసారమును వారించుకొనుము. ( విడుచును. )

రావ—అది నన్నేమిచేయఁగలదు. నీవిద్దాన నంతమొందెదవు.

రాము—ఏటికీ ప్రయాసము ? దానిని దేవారించితిని ( విభీషణునితో ) ఓయీ మీయన్నమేన నెన్ని బాణములు నాటినను బ్రయోజనము లేకున్నయది. హేతువేమి ?

విభీ—రామభద్రా ! వీనినాభియందమృతభాండ మొండుఁగలదు. దానిబ్రహ్మాస్త్రమున నింకించితిరేని తప్పక మీచే వధ్యుఁడగును,

రాము—రావణా ! నామాటలాలింపుము. చెడకుము.

రావ—ఓరీ ! నీప్రగల్భములు మానుము.

లక్ష్మ—అగ్రజా ! అలసింపనేల ?

రాము—నోపటివాక్రత యిటులనుండె రాక్షసేశ్వరా, ఈబ్రహ్మాస్త్రమున నీవంతమొందెదవు. ( బ్రహ్మాస్త్రమును విడుచును )

రావ—హా రామా ! ధన్యోస్మి ధన్యోస్మి. ( పడిపోవును. )

( తెరదిగును. )

## తృతీయరంగము — అరణ్యప్రదేశము.

[ ప్రవేశము — రాముఁడు విచారముతో ]

రాము — పరిగ్రహింతునా ? పరిత్యజింతునా ? ఇదివిషమపరీక్ష
పరిగ్రహించితినేని, భర్తనువీడి యొంటిగఁ బగతునింటనుండిన పడఁతిని. రాముఁడు మోహపాశబద్ధుఁడై — స్త్రీలోలుఁడై — యుక్తాయుక్తపరిజ్ఞానశూన్యుఁడై — చేకొనెనని లోకులు నన్నెంత నిందింతురు. పోనిమ్ము నామాటకేమని యూరకొనినచో దిగంతవ్యాప్తమై — అనవమానమై — శారదపూర్ణిమాచంద్రికా సంకాశమై — కువలయాహ్లాదకరమగు మారఘుకులముకీర్తి నేటితో కళంకమునొందునే ! ఏమిసేయవలయును ? ఏమార్గమును స్ఫురింపకున్నదే ! చేయుటకేమున్నది. ఎట్లైననుఁ బరిత్యజింపకఁదప్పదు. పరిత్యజించితినేని అగ్నిసాక్షిగఁ గైకొనినభార్యను — అనుకూలవతియగుభార్యను — తన్ను విడఁజాలక సకలసుఖములఁ బరిత్యజించి, వల్కలధారిణియై, వన్యఫలాహారిణియై, భయంకరసత్త్వారావ సంయుతమగు నరణ్యముల కరుదెంచినభార్యను — తన్నేజీవమని లోకమని, సుఖమని, భావించుపరమపతివ్రతాశిరోమణియగు భార్యను — త్యజించినఘోరపాతకము నన్నెన్నిజన్మములకైనఁ ద్యజించునా ? అదిగాక మాజానకి వర్తనము నెఱిఁగినవారెల్లగును, నాసముఖమునఁగాకపోయినను, పరోక్షమునన్నైన, రాముడెంత కఠినహృదయుఁడు — ఎట్టిక్రూరకర్ముఁడు — ఎంతవివేకహీనుఁడని తిట్టకుందురోటు? అకటా ! ముందునకుబోవ నూయి, వెనుకకుఁబోవగోయి — ఎటులఁబోయినను, ప్రాణసంకటమే. ఈవిషమపరీక్షయందెట్లు తీర్ణుఁడనగుదును. అకటకటా ! జానకీవియోగమతిదుర్భరము. నాజానకిని — నేఁగాన్పింపకున్న నిముసమొక్కటియే మహాయుగమని భావించుజానకిని — ఆనందమయప్రకృతిని నారూపావలోకనేతరమునెఱుంగనిజానకిని — సుఖసమయములనే గాక కష్టకాలములఁగూడ నన్ను వెన్నాడిన సహధర్మచారిణియగు జాన

కిని—నా సుఖపేటికయగు జానకిని—నా బహిఃప్రాణమగు జానకి
ని—విడచుటయా ? ఎంతకష్టమెంతకష్టము ! ( యోచించి ) హృ
దయము కఠినపాషాణముగ నొనర్చుకొని యెటులనో సహించెదన
నుకొనినను, నా ప్రియాస్వరూపిణిని దలంచినంతనే హృదయము వ్ర
క్కలగుచున్నది. ఇట్టి దుర్భరభీషణాశని సంకాశవాక్యములా మహా
సాధ్వీమణులం బడినతోడనే యీపాడులోకమును బరిత్యజింపదా ?
నాకరగ్రహణమొనర్చినదాది కడలేనిడగాడ్పుల బడుచుండవేగాని
సుఖలేశమేనియు నెఱుంగవే అయ్యో ! జానకీ ! మనోనాయకీ ! ఈ
ఘోరమగు మాట— నాదరిజేరకుమనిమాట—నిన్నుం బరిత్యజించితి
నను మాట—లోకాపవాదమునకు భీతిలి యింత జేసితినను
మాట—నావంటి నగహ్వరముండి వెలవడినతోడనే—ఎట్టి యా
ఘాతమును— ఎట్టి భీతిని—ఎట్టి వ్యసనముం బొందెదవో, లేక నీలోకమును
వీడిపోయెదవో ! హా కటిక విధీ ! లోకమున బహునికృష్టమగు. హేయ
మగు [illegible] యోగ్యమగు కార్యదానిసేయించితివి అంతేగాక [illegible] స్త్రీ
హత్య [illegible] సిద్ధపడగనుంటివి. ఇందులకానన్ను సృజించుట. లో
కాపవాదమా ! ఎంత ఘోరకార్యమును సేయింపనెంచితివి. హాహా
మా ! ఏ [illegible] నేర్పించెదవు. దూరముగా బొమ్ము జానకీ ! ఇకనివు
నాతల [illegible] ము. అకటా ! మరతుననినను మరవరాకున్న
ది. [illegible] మిలతియుకస్మాత్తుగ దెబ్బ సాధ్యమగునా? ఇట్టివిష
మసమయ [illegible] హృదయసింగికుండ నాధుహీనజరుగకుండ నాకు
[illegible] కేవల సహాంగణలోకాపవాదభయముచే
నిర్దా [illegible] పరిత్యజించుటాకు శాపము. హాహా పాశబం
ధనవ [illegible] నాగు న [illegible] దుఃఖితము.
ఆహా ! [illegible] గుణదోషములు [illegible]
[illegible] ంతభాగ్యము ! [illegible]
[illegible]

[ పరివేశము—సీతఆతురతతో రాముని పాదములపైఁ బడి
సీత కన్నీరునించుచు ]

సీతా— మహాభాగ్యము ఆర్యపుత్త్రుని... ఆర్యపుత్త్రుని... ఎన్నదినములకు చూడఁగలిగితిని, సుధ్యరాన్నై తిని.

రాము— జానకీ ? ఆలమున శాత్రవులఁ బరిమార్చి, పౌరుషము పి అమర్షలాభమునొందితి. వైరి కృతావమానము రూపుమా కృతార్థుఁడనైతిని. నేటికి నాశ్రమసఫలించెను, ప్రతిజ్ఞ తీరెను. నేనెడ బాసియున్నయెడ నీచలచిత్తుఁడగు రావణుఁడు నిన్ను గహనాంతరము నుండి మ్రుచ్చిలి దెచ్చినది దైవకృతముకానిలోకులూరకొనరు.

సీత—( తనలో ) హృదయమా ! వ్రక్కలుగాకుము. ఆర్యపుత్త్రుని నోటనుండి యెట్టి యమంగళవాక్యము వెలువడునోకదా ?

రాము—( తనలో ) ఈపూతిచరిత్ర—యీమహాసాధ్వి—యీ మాయకురాలు—యీ నామాట వినినంతనే యెట్టిమాటాటుండునో ?

సీత—( తనలో ) ఆర్యపుత్త్రుఁ డేటికో చింతాక్రాంత చిత్తుఁడై పరితపించుచున్నటులఁ దోఁచెడిని. ఏటికో నాడెంద మాందోళన మొందుచున్నది.

రాము— కాంతా ! వనచరసేనఁగూల్చుటయు, వారాసిదాటివచ్చుటయు, పుత్త్రమిత్రామాత్య సమేతముగ పంక్తికంఠునిఁ బవరమునఁ బరిమార్చుటయు, రఘుకులయశోరక్షణార్థముగాని నీకొఱకుఁ గాదని యెఱుఁగుము.

సీత— హా ! జీవితేశ్వరా ! ఇదితగునా ? కర్ణభీషణముగు నీకఠినవాక్యమును ప్రాకృతునివలెఁ బలుకనగునా ? ఈమాట మీనోట వెలువడుటయు, వినుటయు, ననర్థముగాదా ! మీరిట్లెల నన్నో నాడెదరు; నిక్కమా ? మెలమా ? భవద్వియోగానల పరితప్తహృదయనగు నన్నిట్లు నొందింపనేల ?

రాము— బోటీ ! కోటిమాటలేటికి ? ప్రాప్తచారిత్ర్య సందేహమై నాయగ్రభాగమునమున్న నీవు అక్షిరోగిచెంతనున్న దీపము

విడాన నాకుఁబ్రతుకూలవు. ఇఁకఁగుందనేల ?

సీత — అయ్యయ్యో ! నాథా ! నాథా ! నావర్తనము నీ కెఱుఁగునే ? ఎఱిఁగియు సర్వజ్ఞులరగు మీ రిట్లు నన్ను బాధింప దగునా ?

రా — అతివా ! రావణుఁడు క్రూరకర్ముఁడు నీవో ? త్రిలోకసుందరివి, మఱియుఁ దనపురినొంటినుంటివి లోకులనుమానింపరా ?

సీ — హా దేవా ? ప్రాణేశా ! దుఃఖభరము ననవశనై యుండుతరి దుష్టదైత్యగాత్రసంస్పర్శనొందితిఁగాని వేఱొండుఁగాదు కదా ! ప్రచండపాతకము. మీరువల్కినమాట దుర్జాతినాయెడ యుండు నట్టించుఁగాక విశ్వంభరసంభవనై మీకుఁగూర్చు భార్యనైయున్న నా యందునా ? పిన్నటనాటనుండియును నామానసము మీ కెఱుఁగునే ? పరులచేఁగ్రహింపఁబడుట కేశక్యమగుట నా మది మిమ్ముఁదవిలె, దేహముమాత్రమేఁ జిక్కె.

రా — మగువా ! పరగృహనివాసినియగు పత్నిఁ గ్రమ్మఱఁ బరిగ్రహించుటకు మానముఁగల వాఁడిచ్చగింపఁడు. రావణాంకపరిభ్రష్టవై దుష్టదృష్టిచే పరిదృష్టవైన నిన్ను మఱల నేఁ దిరుగఁ గైకొందును ?

సీత — నాథా ! నా మొఱాలింపవా ! నామాటవిశ్వసింపవా ? ఆరావణుఁడు నన్నుఁజేరఁగలఁడా ? మంత్రపూతమగు పురోడాశమును హవ్యవాహనుఁడుఁ దప్పఁగాలి శునకముఁ జేరనగునా ?

రా — అబలా ! ఇంక పగవనేటికి ? నీవెన్నిఁజెప్పినను నిన్నుఁ బరిగ్రహించుబుద్ధి మాకు లేదు నీకో నాకు నిమిత్తము లేదు — నీయందాసక్తి లేదు — ప్రియము గాదు — మా మూర్ఖునకువరించిన నిన్ను దేనిఁజనుము, లేదేని, కుశలా నమ్మినయీ లక్ష్మణ, భరత, శత్రుఘ్న, విభీషణ, సుగ్రీవాంగదాదులలో నిచ్చవచ్చినవాని వరించి నాత్మసంరక్షణార్థము...

సీత — దేవా! కలకాలముఁ గలసి నాతోఁ జెలిమిచేసి సల్లా

సంచార సహక్రీడల సంగోపనంబొనగూర్చిన వాఁడవయ్యును, నాహృదయానందకరుఁడవగుట సేయానంద భాగ్యనై తిని. అక్కటా ! ఇట్టి కంత నాత్మయందిడికొనియు, నాఁడేవిడనాడక నాక్షేమము నరసిత మ్మని వాయుసుతుకేల పంపితివి? అనుపాధిమయుఁడు నాఁటినా దైన్యంబు దుస్సహమగనియుండెఁగదా ! అయ్యది మీకుఁ దోఁపలేదా ? ఈయుదంతమింత కేసియు నాకుఁ బెలిపంపవో ప్రాణనాథుల నప్పుడే బొత్తిగా మరచితివా? హా ! మిమ్ముఁ బాసిన క్లేశము నన్నిన్ని దినములు బాధించునా ? ఇందఱిలో నాకిట్టి గట్టికష్టముఁగునా ? — నాథా ! మీకు శ్రమ సహింపుదునా ? — మీ సఖులగు సుగ్రీవాదులు సుఖాన్వితులై యుందురా ? — నీ పవమాన రహితులై జగముల సత్కీర్తి వహించు చుందురా ? — కటా ? ఎట్టి దురంపాప్ప్రాప్తమైనది ? ఆర్యపుత్రా ! నీవుని త్యసత్యవ్రతుఁడవే ! [illegible] నీచేనాచరింపఁబడిన పాణిగ్రహణము — అగ్నిసాక్షిగ నొనర్చిన పాణిగ్రహణము — వసిష్ఠ వామదేవ కాలఖల్యాది మహామునుల సమక్షమునఁ గావించిన పాణిగ్రహణము — జనకదశరథాది రాజన్యుల మోల్ల నాచరించిన పాణిగ్రహణము [illegible] ! అసత్యము [illegible] ! అవాచ్యమయ్యెనే ! అశ్లీలమయ్యెనే ! నాకింత [illegible] కూర్మియు, భక్తియు, [illegible] ! బహిష్కరించితివే ! విసర్జించితివే ! హా ! హా ! [illegible] పరిత్యజింపఁబడి [illegible] లోకమునకింకా [illegible] — [illegible] ధాత్రీగర్భమున [illegible] మిథిలేశుని చేఁ [illegible] లోకము [illegible] తుట్టతుదకిట్టి [illegible] మునగ్నుకొనుట [illegible] భూ [illegible] సాక్షులుగా [illegible]

[illegible] ! [illegible] కోరా

పుత్రియెడ నించుకేని యనుమానింపఁ బాడియే ?

రాము.—సీత పూతచరితయే యగుఁగాక—మహాసాధ్వీమణియే యగుఁగాక—ధాత్రీజాతయే యగుఁగాక—భర్తను వీడి పగతునింట నుండుట లోకమనుమానించును ?

లక్ష్మ—మహానుభావా ! జ్ఞానశూన్యుల మాటలను పాటించి మహీజాతను, సాధ్వీమతల్లినిఁ బరిత్యజింతువా ? ఇదినీకు న్యాయమని తోఁచెనా? యుక్తాయుక్తవిచక్షణుఁడవే!—సర్వజగదారాధ్యుఁడవే!—సర్వస్వతంత్రుఁడవే? నీ రాజ్యమున నిన్నధిక్షేపించువారము

హను—రామభద్రా ! జన్మపరిపూతయగు భూజాతనుడెమా-మాతనుఁగూర్చి లోకులనుమానింతురా ? కల్ల.

లక్ష్మ—అన్నా ! ప్రమాణపద్ధతిలేని పామరుల మాటలను పాటించుట కేవలమధర్మము. అధర్మము. ముమ్మాటికి నధర్మము—

రాము—తమ్ముఁడా ? రాజునేను స్వతంత్రుఁడనని జానపదులయందనాదరణ మొనర్చి వారిని లెక్కఁగొనక యిచ్చవచ్చిన తెఱఁగున దిరుగుట యనుచితము— అన్యాయము—అధర్మము—వినాశకరము—రేఁడు పౌరుల చిత్తవృత్తి నెఱింగి తిరుగవలెను; వారలకు దనపైఁగల కూరిమిఁ బ్రతిక్షణముఁ గనుఁగొనుచుండవలెను; వారిచ్ఛకింపని మేరువు నైనను త్రోసిపుచ్చవలెను—కల్పవృక్షము నైనను కాల్పవలెను—నాయనా ! పౌరులెట్లు జ్ఞానశూన్యులగుదురు? పౌరుల ప్రేమచే రాజ్యము సస్యవృద్ధినొందును—పౌరుల యసూయచే రాజ్యము పాడగును—ధ్వంసమగును—నిర్మూలమగును—నాయనా! రాజు సహస్రాక్షుఁడై సర్వకాలసర్వావస్థలయందును గోటీశ్వరుని మొదలు కూలివానివఱకును—కాషాయాంబరధారి మొదలు కాటికాపరివఱకును—వివేకధనుని మొదలు వెర్రివానివఱకును—తన రాజ్యమునందు—తన పరిపాలనమునందు—తన సేవకులయందు—తన భార్యయందు— వేయేల? ఆహారవిహారములయందుఁగూడ నేమనుకొందురో ? ఎట్టియాశయముతోనుందురో ! ఎట్టిప్రేమతోనుందురో ? ఎట్టి విశ్వాసముతో నుందురో ? ఎట్టియూష్మతో నుందురో ? ఎట్టియసూయతోనుందురో

ఎట్టిభీతితో నుందురో ? కనుఁగొనుచుండవలెను. అట్టిరాజు జానపదులు జ్ఞానశూన్యులని యోజించితనయిచ్ఛవచ్చినచొప్పున తిరుగుటయా? ఎంతఘోరమెంత ఘోరము మనయిక్ష్వాకుకులమందుఁ బౌరులకెట్టిగౌరవము—యెట్టివిశ్వాసము—యెట్టిదయ—యెట్టిభక్తి—కలిగివర్తింపుచుందురో! కనుచుంటిమే? వారలట్టికీర్తి నొందుటకు హేతువేమి? పూజ్యులగు పూర్వులు తాము సర్వస్వతంత్రులమని విఱ్ఱవీఁగక ప్రజానుమతినిగొని కార్యనూచరించుట యే. అట్టితరతరములనుండి యార్జించిన మహాకీర్తిని భామినీమోహపాశబద్ధతఁ బాడుసేయుమందువా? అతిపవిత్రమగు ఆర్యావర్త పుణ్యభూమిని పరిపాలించిన సార్వభౌములలో నొక్కరేని ప్రజానుమతంబును వడయక సంచరించిరా ? నా రాజ్యమున నేను సర్వస్వతంత్రుఁడఁగాను, ప్రజలకధీనుఁడను కాన సీతపూతచరిత యని తెలియునంతవఱకు స్వీకరింపను. తాన కల్మషహీని పావకముఖంబున శుచియై వెలువడుఁగాక, ఆలసింపక చితిఁ బేర్చుము.

సీత—సౌమిత్రీ ! నిక్కముగ నేను మహాపతివ్రతనేని, మనోవాక్కాయకర్మముల చేతను, సర్వకాలసర్వావస్థలయందును, శ్రీరామచరణారవింద ధ్యానతత్పరమెఱుఁగనేని, భూమ్యాదిపంచ భూతములును, ఇంద్రాదిదిక్పాలకులును, బ్రహ్మాదిత్రిమూర్తులును డెందములనానందమొంద. అతిపవిత్రమగు నార్యావర్తమున సాధ్వీశిరోరత్నములకాదర్శమురాలనై మీరుఁగాంచుచుండ నిర్దోషురాలనని నొక్కివక్కాణించి యగ్నిఁబ్రవేశించి నానిర్దోషత్వమును నిరూపించెద. నాయందు నీకుఁగూరిమియు, భక్తియు, గౌరవమునుఁగలదేని యిట నొక చితిఁబేర్చుము.

రాము—అనుజా ? ఏలనాలసింతువు ?

లక్ష్మ—(తనలో) ఏ సాధ్వీచరణారవిందముల కనవరతము నమస్కరించుచుంటినో ! ఆమెకుచే జేతులఁ జితిఁబేర్చుచుంటినే! ఎంతఘోరమెంతఘోరము ( చితిఁ బేర్చును )

సీత—నేనగ్నిఁబ్రవేశింపకపూర్వము నిర్దోషురాలనని నొక్కినొ

కు చెప్పుచున్నాను. ఓకర్మసాక్షీ ! ఈలోకమున నీవెఱుఁగనిదేదియు నుండదు. ఓయింద్రాదిబృందారకులారా నేనకల్మషననుటకు మీ రేసాక్షులు ( రాముని పాదములకు నమస్కరించి) ఆర్యపుత్రులకు నేవ రాలి కడసారినమస్కారములు— ( అగ్ని చెంత కేఁగి )

ఓహవ్యవాహనా ! అఖర్వగర్వసమావిష్ట [illegible] తమసదూ రీకృతస్వతేజః ప్రభాభాసమానకీలికీలా పీతా ! ప్రళయకాలాభీల సంభూతజ్వాజ్వల్య [illegible] జ్వాలికా [illegible] లికా పుంజసప్త జిహ్వాఘూర్ణి తబ్రహ్మాండభాండోదరా ! అనేకభూ [illegible] దత్తాద్యా హుతీర్వాహన పవిత్రచరితా ! దశరథసుత [illegible] భూజాత [illegible] అఘౌఘ నిస్సారణపవిత్ర తేజా ! జాతవేదా !

చ॥ అనయమునాగు ప్రాణవిభు నాత్మభజించుచు నుందునేని మే
దినిఁగడు సచ్చరిత్రనయి దివ్యులు మెచ్చఁగ నుంటినేని, కా
దనక [illegible] ఁగునా [illegible] లు మంగినేని, న
న్నలుఁడ! హవ్యవాహనుఁడ! [illegible] పవిత్రునిఁ జేస్.

( అని యగ్నిఁ బ్రవేశించును )

లక్ష్మ— హా ! దుర్భరము—దుర్భరము—చూడనోప! చూడ నోప !! ( అని వెనుకకుఁ జనును. )

[ ప్రవేశము—అగ్నిదేవుఁడు సీతయు ]

అగ్ని— రామభద్రా ! ఈమె లోకైకసాధ్వి ! పవిత్రచరిత్ర ! ఈమె యందెట్టి దోషములేదు ఈభూమిని నా [illegible] చేసి సు చరిత్రవ నేగూడి [illegible] మోఁగొని లోకములు సంతోషింప సు ఖింపుము. ( జానకి నొసంగును. )

రాము—( సీతచేయిఁ బట్టుకొని) ప్రాణేశ్వరీ లోకాపవాదమునకు భీ తిలి యింత జేసితిని [illegible] మన్నింపుము—

సీత—ప్రాణేశ్వరా ! [illegible] మునకు వగవఁబనిలేదు.

అగ్ని— [illegible] ! [illegible] రావణాసుల సంహరించుటచే లోకము [illegible] ఇంద్రాదులు నీ గౌరవమునొసంగిరి నీవేమ [illegible] ము పవిత్రమయ్యె.

రాము— ...దము దేవా! మృతవానరులను జీవింపఁ జేయుఁడు.

అగ్ని—అసుంగ్గర్భగతులగు వారలుదక్క మిగిలినవారెల్లరును జీవించెదరు—నీకై భరతుఁడు వేచియుండె నింకనీవు శీఘ్రంబున న యోధ్య కేఁగుము పట్టాభిషిక్తుఁడవగుము. (వానరులు లేతురు)

రాము—మహాభాగ్యము.

[ ప్రవేశము—విభీషణుఁడు ]

విభీ—ఆర్యా! శ్రీరామచంద్రా అదే! పుష్పకము సిద్ధముగనుంచితి నందధిరోహించి అయోధ్యాపురి కేఁగుదమురండు.

రాము—మహాభాగ్యము.

( అందరును నిష్క్రమింతురు. ) (తెరదిగును)

తురీయరంగము—పట్టాభిషేకమంటపము

[ప్రవేశము:—శ్రీసీతా రామ లక్ష్మణ భరత శత్రుఘ్న విభీషణ సుగ్రీవాంగదాదులును,కౌసల్యాదులును వసిష్ఠుఁడు ]

శ్రీరా } సభాస్థారులకు వందనంబులు.
సీత }

వశిష్ఠుడు—సీతారాములకు శుభంబు లొనగూడుగాక.

పౌరులు—శ్రీసీతారాములకు మంగళములొనగూడుఁగాక.

సీత—రామచంద్రునకు జయమగుగాక; ఇక కాగలభరత

భరతవాక్యము

గీ॥ ధారుణి నిష్కంటకంబయి తనరుగాక
ఉర్విజ లెల్లరుఁ బరిభక్తి నుండ్రుగాక
వరషములు మూఁడు ప్రబతి నెలఁగురియుగాక
ప్రజకుస్వారాజ్య సుఖములవడునుగాక

—గద్య—

ఇది శ్రీ దేవ రాజసుధీ త్రిపవిత్రి మంగిపూ
తనూభవ శ్రీ రామచంద్రశాస్త్రి ప్రణీ
రామ నాటకమునందు పంచ
సమాప్తము

శ్రీ శ్రీ శ్రీ

# రాబోవుగ్రంథము

## కేతకి



ప్రదర్శనానుకూలమగు 5 అంకముల సాంఘిక రూపక ఇందు వరశుల్కము వలని యిక్కట్టులు హృదయంగమముగఁ జి పఁబడినవి. కన్యల కష్టములు—జననీ జనకుల సంతాపము— ష్టదు రాచారములు—కన్నుల గట్టినట్టుల—హృదయ ముకురము ప్రతిబింబించునట్టుల—ఒడలు జలదరించునట్టుల వ్రాయబడినవి.

కృతికర్త:—ముంగిపూడి శ్రీరామచంద్రశాస్త్రి

ఈ క్రింది పద్యములవలన శైలి గననగు

సీ॥ కలకుపేలు కట్నాలు గూర్చవఁగాని పెండ్లి కార్యము దలపెట్టరాదు.
భూములు గృహములు భూషణంబులునమ్మ వేయిరూప్యములైన విలువరా
ధనవంతులైన బాంధవులందు దాక్షిణ్యమున మాటఁగలనైన వినఁగరాదు.
అన్యవంశజునకునైన బెండిలిసేయఁ గులములోఁదలయెత్తి మెలఁగరాదు
అక్కటా! భువనైకమోహన శిరీషకుసుమ కోమలనవయౌవన సుకుమా
మణికిపాడు కొలము మర్యాదచేత మగనిఁగూడెడి సౌఖ్యమీజగతి లేదు

తేశ్వరు చెంతఁజేరి సౌఖ్యములందు తరుణులఁజూచిన తరుణమందు
కృతితోఁబరిహాస మొనర్చెడు కామినీమణులను గనినయపుడు
పసి యని ప్రేమఁబిల్వఁగఁబతిఁజేరు బాలికల నీక్షించువేళలందు
తొలియల్కఁదాల్చి సాధించెడు సారసాక్షులఁగాంచుసమయమంద
గ దుఃఖంబు గడలుకొనఁగ దైవమాయెన్నఁడైన: వేధవునిఁగూ
మనా యని వెక్కి వెక్కి యేడ్చుచుండెడి స్త్రీజన్మమేలజగతి.

మేనేజరు, లలితకవితాకార్యస్థానము.
అగ్రహారము పాలకొండపోస్టు, విశాఖపట్నంజిల్లా.